LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

జిల్లారైతు

మున్సిపల్ ఎన్నికలలో సమర్థులైన
అభ్యర్థులనే ఎన్నుకోండి -
నమ్మకమైన, నాణ్యమైన నగలకు
మా షోరూంకు విచ్చేయండి.

KJ KRISHNA JEWELLERY
(CENTRALLY AIR-CONDITIONED)
Chinna Bazaar, Nellore - 1, Ph: 327531, 324680

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 71 సంచిక : 11 10.3.2000 శుక్రవారం 12 పేజీలు వెలపాడు రూ.2.00లు ముద్రణ : నెల్లూరు శ్రీరామమూర్తి

ఎదురు వచ్చిన పదవి సిరిని రమేష్‌రెడ్డి తెలిసి తెలిసి కాలితో తన్నేయడంతో ...

సింహపురి పుర రాణి యశోధరే!

పోలింగ్‌కు మూడు రోజులు ముందు గాని నెల్లూరులోనే మునిసిపల్ ఎన్నికల ఫలితం నిర్ణయమై పోయినట్లు కన్పిస్తుంది. ఓటర్లలో స్పష్టమైన, నికరమైన, దృఢమైన నిర్ణయం జరిగిపోయినట్లు అగపడుతుంది. సింహపురి పురపాలక సింహాసనంపై కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ వి.యశోధరను ఆశీనురాలిని చేయాలన్నది ఓటర్ల నిశ్చయమని అర్థమై పోతున్నది.

రెండు ప్రబలమైన పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగే సమయంలో, పోటి నువ్వా నేనా అనేంత తీవ్రంగా వున్న రోజో ఏ అభ్యర్థిని గెలుపో పూహించి, ప్రకటించడం సాహసోపేతం; సమస్యాత్మకం! కాని నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో మాత్రం అది పెద్ద సమస్యగా కన్పించడం లేదు; పాపమన్పించడం లేదు. పరిస్థితి తెలతెల్లంగా కన్పడి పోతున్నప్పుడు ఫలితం అంచనా కట్టడానికి తటపటాయింపు ఎందుకు?

విద్యావంతురాలైన యువతిగా, అమ్మ దయాభావాలు కల్గిన మహిళగా, చురుకుదనం మూర్తీభవించిన చలాకీ రాజకీయవాదిగా, మంచి వాగ్ధాటి కల్గిన వక్తిగా డాక్టర్ యశోధర నెల్లూరు పౌరులను ఆకట్టుకోగలిగారు. ఆమెలో ఇంతటి సమర్థత వుందని ఎవరూ పూహించలేదు. మంచి కుటుంబం, చదువు, సంస్కారం, పదిమందితో పరిచయం కల్గిన అభ్యర్థిని కోసం కాంగ్రెస్ నేతలు జరిపిన అన్వేషణలో యాదృచ్ఛికంగా వెలికి వచ్చిన యువతి ఆమె. నిజానికామెకు ఇష్టం లేని పని ఇది; అభ్యర్థిత్వ ప్రతిపాదన రాగానే ఉలిక్కిపడింది. రాజకీయ ఆశలు, ఆలోచనలు ఏ మాత్రం లేకపోవడం అందుకు కారణం. కాని పోటికి సిద్ధమైన మరు క్షణం నుంచి ఆమెలోని అంతర్లీన ప్రతిభ పాఠాం నుంచి గంగ పెల్లుబికినట్లు బయటకు వచ్చేసింది. తమ అభ్యర్థిని ఇంతటి సమర్థురాలని కాంగ్రెస్‌నేతలూ పూహించి వుండరనడం వాస్తవం.



అయితే కేవలం అభ్యర్థిని పట్ల జనంలో ఏర్పడిన సదభిప్రాయమే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంత పూపురావడానికి కారణమనుకోవడం పొరపాటు. డాక్టర్ యశోధర పట్ల వ్యక్తమౌతున్న సానుకూలత మధ్యతరగతి కుటుంబాలకు, విద్యావంతులకు మాత్రమే పరిమితం. సన్నజనం తన పట్ల ఒక అభిప్రాయం ఏర్పర్చుకునేంతగా ఆమె వారిలోకి చొచ్చుకుపోలేదు; అంత సమయమూ లేదు.

ఇప్పుడు టౌన్‌లో ఏర్పడిన కాంగ్రెస్ వాతావరణానికి కారకులు, ప్రేరకులు తెలుగుదేశం నేతలేననడం నిజం. ఇది కాంగ్రెస్ అభ్యర్థిని గెలుపు అనడం కంటే తెలుగుదేశం అభ్యర్థిని తాత్కాలిక అనూహ్య ఓటమి అనడం సమంజసం. రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు వుండవు. తన రాజకీయ ప్రాభవ దీపం కొడిగట్టి పోతుందన్న భయంతో అందర్నీ ప్రాధేయపడి, పంతం పట్టి తన శ్రీమతికి టిక్కెట్ తెచ్చుకున్న రమేష్‌రెడ్డి - ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం మాని, చేజేతులా దుర్వినియోగం చేసుకున్నారు. తన నెత్తిన తానే మట్టి చల్లుకొంటున్నారు.

రమేష్‌రెడ్డి సతీమణి అభ్యర్థిని అయితే తెలుగుదేశానికి తిరుగు వుండదు - అనే అభిప్రాయంతో ప్రారంభమైంది ఈ ఎన్నికల సీజన్. అనుకున్నట్లే టిక్కెట్ లభించింది. కౌన్సిలర్ టిక్కెట్ల పంపకంలో టౌన్‌లోని అన్ని వర్గాలకూ తలా కొంచెం పంచి, పెద్దగా సంతృప్తులు లేకుండా చేసుకున్నారు. ఏకాభిప్రాయం అసాధ్యమైనా - అందర్నీ ఏకం చేశారన్న అభిప్రాయం కల్పించి మరీ ప్రచారం ప్రారంభించారు. ఇదే ధోరణి కొనసాగి వుంటే కాంగ్రెస్‌కు ఇంత పూపు వచ్చి వుండేదే కాదు. కాని ఇంత వరకు తనకు అనుకూలంగా వుండిన వాతావరణాన్ని తనకుతానే ధ్వంస చేసుకున్నారు రమేష్‌రెడ్డి. తెలుగుదేశం కౌన్సిలర్ అభ్యర్థులను గాలికి వదిలేశారు; కార్యకర్తలను పూర్తిగా విస్మరించారు; ఉత్తేజంపులు, పూలవర్షం కురిపించుకోవడంపై చూపిన శ్రద్ధ ప్రచార యంత్రాంగాన్ని సమన్వయం చేయడంలో ఏ మాత్రం చూపడం లేదు. తెలుగుదేశంలోని ఇతర వర్గాల నాయకులెవరి సహకారం తీసుకోలేదు. ఆర్థిక స్థోమత లేని కౌన్సిల్ అభ్యర్థులకు సాయపడలేదు; వార్డులలో తిరుగుబాటు అభ్యర్థులుగా నిలబడిన వారికి నచ్చచెప్పలేదు; టిక్కెట్ల పంపకంలో అలిగిన వారిని బుజ్జగించలేదు. "ఎవరికి పుట్టిన బిడ్డవురా వెక్కివెక్కి ఏడ్చేవు" అన్నట్లు వదిలేశారు పార్టీని. అభ్యర్థినిని! ఫలితం - ఈ దుస్థితి!

తన స్వంత రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడినప్పుడు, తన సతీమణిని రంగంలోకి దింపి ఇంత నిర్లక్ష్యంగా ఎన్నికల యంత్రాంగం నడపడం ఎందుకో రమేష్‌రెడ్డికే తెలియాలి. గెల్చిపోతామన్న ధైర్యం, ఆత్మవిశ్వాసం ఆయనలో

తరువ 11వ పేజీలో

పొట్టేలు కొమ్ములు తగలగానే కొండలే పిండి అవుతున్నాయేమిటి?

గూడూరు రాజకీయంలో కల్లోలం రేపారు - కోరూరు మిరారెడ్డి. పట్టుమని పాతికేళ్ల వయస్సులేని పనివారు. ఉద్రేకానికి లోనై కొందరితో ఢీ కొంటున్నారు అని జాలిపడిన వారంతా చిత్తరపోయేటట్లు ఎన్నికల రణరంగంలో వీర విహారం చేస్తున్నారు. మహాబలోపేతం అనుకున్న తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలను వీరు గార్పించి తన పేరు మోత మ్రోగెటట్లు చేస్తున్నారు.

నామినేషన్ల సమయానికి వున్న వాతావరణం ప్రకారం తెలుగుదేశం విజయం సునాయాసం అన్పించింది. అభ్యర్థిని శీలం శోకర బలజ కులానికి చెందినది కావడంతో వీలి కాంగ్రెస్ నిర్వీర్యమౌతుందని, తెలుగుదేశం తరపున ఎమ్మెల్యేలు బల్లి దుర్గాప్రసాద్, నల్లపురెడ్డి ప్రసన్నకుమారరెడ్డి, మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీని వాసులురెడ్డి వంటి హేమాహేమీ లందరూ రంగంలోకి దిగడంతో నాయకత్వ లోపం వున్న కాంగ్రెస్‌ను అవలీలగా అధిగమించేస్తారని - మొదట అంచనా వేశారు. శోకర భర్త శీలం కిరణ్‌కుమార్ డబ్బుకు వెనకాడరని భావించారు. కాని ఇప్పుడు ఆ అంచనాలన్నీ తలక్రిందులైనాయి. రాజకీయం తిన్నగా తను నిలబడడం భాయం అని తెలిసిన ప్రక్కక్షణం నుంచి ఆమె కార్యకు చక్రాలు పెర్గుతాయి. చాలా పనివయస్సు కావడంతో అలుపు ఆయాసం రావడం లేదు. ఇప్పటికి మూడు సార్లు మొత్తం టౌనంతా తిరిగి, గడప గడప ఎక్కి, ఓట్లడింగించామె. తలెమా వారెవరూ వ్యక్తిగతంగా వచ్చి ఓటు అడగక పోవడంతో ఓటర్లలో ఆమె పట్ల ఇంట్రస్ట్ పెర్గుతున్నది. ఇంకొక ప్రక్క మిరారెడ్డి

తరువ 7వ పేజీలో

గూడూరులో మీరారెడ్డి జోరుకు పట్టపగ్గాలు లేవు!

గూడూరు ఓట్లలో 40శాతం వున్న బలిజ కులస్తుల నుంచి సహకారం అందుతుందని, రెబల్ అభ్యర్థి రంగంలో వుండడంతో ఓట్లు

ఎప్పటి పాపాలో యానాదిశెట్టికి ఇప్పుడు శాపాలుగా మారాయి!

కావలిలోనూ ఎన్నికల చిత్రం స్పష్టమైన రూపం సంతరించుకొంటున్నది. తెలుగుదేశం కేతిరెడ్డి రామకోటారెడ్డి, కాంగ్రెస్ గ్రంధి యానాదిశెట్టి లిరువురూ పంటి బిగువున, ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని పోరాడుతున్నారు. వారితో పాటు వారి సతీమణులు, పిల్లలు, బంధువులూ కూడా కార్యరంగేట్లు తిరుగుతున్నారు. వాప చేలో పరిగ ఏరినప్పే వుంది వారి పట్ల దంతకం; ఒక్క ఓటు తమకు వచ్చేట్లు కన్పడినా దండాలు, దస్కాలు పెట్టి మరీ ప్రాధేయపడుతున్నారు.

గ్రంధి యానాదిశెట్టి పరిస్థితి అయ్యో పాపం అనాల్సినట్లుంది! పదేళ్లకు పైనుంచి ఛైర్మన్ పదవిపై మమకారం పెంచుకొన్న వాడాయన. గతంలో రెండు సార్లు రిజర్వేషన్ సమస్యతో పోటికి అవకాశం లేకుండా పోయింది. ఎప్పటికైనా తనకు అవసరం పడకపోతుందా అని పదేళ్లుగా రాజకీయంలో తలమునకలౌతున్నాడు. జన్మభూమి వంటి పథకాల ఆసరాతో విధివిధికి సిమెంట్ రోడ్డు వేయించారు. కొన్సిలర్లందరికీ ఆపద్ధాం ధవుడిగా వ్యవహరించేవాడు. కొంత మంది పేద కొన్సిలర్లు ఆయన వద్ద నెలజీతాలు తీసుకొనేవారు. మాగుంట సుబ్బరామిరెడ్డి మంచినీళ్ల ట్యాంకర్లపై పెత్తనం చేసి పేద ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకున్నారు. కాలంలో చేసిన చిన్న చిన్న తప్పులు పెద్ద పెద్ద శాపాలుగా మారి మెడకు చుట్టుకున్నాయి.

దాదాపుగా అన్ని వర్గాల అనుచర

కావలి ఛేర్మన్‌గిరి సైకిల్ ఎక్కేసింది!

ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డికి - విశ్వామిత్రుడికి కర్కుడి వలె శుత్రుపై చేరాడు. కాని తీరా ఎన్నికలు వచ్చేసరికి ఈ ఉపకారాలేవీ అక్కరకు రాలేదు. పైపెచ్చు - ఈ మధ్య గణం ముఖం చాటేయడంతో పాపం గ్రంధి శుత్రుపైన్యం మధ్య చిక్కిన అభిమన్యుడి వలె ఎన్నికల రణరంగంలో వంటరివాడై పోయాడు. ప్రతి చోటా నవాయ నిరాకరణలు, వెన్నుపోట్లు మాత్రమే ఎదురౌతున్నాయి అయనకు! రక్తం ధారకట్టినా భరించి తనకు నిద్రాభంగం కాకుండా శుత్రుపై చేరాన్న అభిమానం మర్చిపోయి, ఇంత నిగ్రహం వుండాలే నువ్వు బ్రాహ్మణుడివి కానే కావు పొమ్మని కర్కుడ్ని శపించిన విశ్వామిత్రుడ్ని ఆదర్శంగా తీసుకున్నాడు - కలికి యానాదిరెడ్డి గారు. మనసును ఎలాస్టిక్ దారం వలె ఎంతగా సాగదీసి వికాలం చేసుకున్నా లోలోపల రగులుతున్న ఆవేదనను అణచుకోవడం

తరువ 7వ పేజీలో

తూర్పు టౌన్‌లో కాంగ్రెస్ పూజ్యం- దక్షిణాదిన దేశం నీడ పడలేదు!

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో ఛైర్మన్ అభ్యర్థి పరంగా ఎన్నికల ఫలితం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నప్పటికి - వార్డులలో మాత్రం త్రాసు అటు, ఇటు సమంగా పూగుతున్నది. దారాపు 90 శాతం వార్డులలో పోటి హోరాహోరిగా వుంది. కౌన్సిలర్ ఎన్నికలలో సాధారణంగా పార్టీల గుర్తులు వెనుక సీటుకు వెళ్లిపోయి, అభ్యర్థుల గుర్తింపు ప్రతమ పీఠం ఆక్రమించడం సహజం. అభ్యర్థి స్థానికుడై, స్థానికులతో సన్నిహిత్వం కల్గిన పేట పార్టీ ప్రభావం పని చేయదు. ఎవరి గెలుపు, ఓటమి అయినా రెండు మూడు వందల లోపు ఓట్లలో నిర్ణయమయ్యే పరిస్థితులలో వ్యక్తుల ప్రాధాన్యతకే విలువ ఎక్కువ. అందువల్ల నెల్లూరులో ఛైర్మన్ అభ్యర్థినిగా డాక్టర్ యశోధర గెలుపు ఖాయమై పోయినప్పటికి వార్డులలో మాత్రం చాల పేట్ల తెలుగుదేశం అభ్యర్థులు గెలవబోతున్నారు. వార్డుల వారీగా రాజకీయ పరిస్థితుల సమీక్ష గతవారం ఇచ్చాం. ఈ వారం టూకీగా వార్డులో ఎవరిది గెలుపో సూచిస్తున్నాము. మా విలేఖరుల బృందం రెండంతా తిరిగి, కొన్ని వందల మందితో మాట్లాడి సేకరించిన సమాచారం ఆధారంగా వెలువుస్తున్న అంచనాలివి.

మా లెక్క ప్రకారం కాంగ్రెస్ 18 వార్డుల్లో, తెలుగుదేశం 13వార్డుల్లో, బిజెపి మూడింటిలో, సిపిఎం వాలుగింటిలో గెలవబోతున్నది. ఆరు వార్డుల్లో మాత్రం పోటి ఎటూ తేల్చి చెప్పలేకుండా వున్నాం. వార్డుల వారీ పరిశీలన చేస్తే టౌన్‌లో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక పార్టీ ప్రబలంగా కన్పిస్తున్నది. రైలు కట్టకు తూర్పుగా 1వార్డు వెంకటేశ్వర పురంలో మొదలుపెట్టి, కిసాన్‌నగర్, జకీర్ హుసేన్ నగర్, మైపాడు రోడ్డు, కొట్టగుంట రోడ్డు, స్టోన్‌హౌస్‌పేట, నవాబుపేట, ఉస్మాన్ సాహెబ్‌పేటల మీదుగా ఎసి నగర్‌లో ప్రవేశించే వరకు 10వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి

కాంగ్రెస్ ఖాయం	: 18
దేశం గ్యారంటీ	: 13
బిజెపి స్వంతం	: 3
సిపిఎం గెలుపు	: 4
పోటాపోటీ	: 6
మొత్తం	: 44

అన్నవాళ్వెవ్వరూ గెల్చే సూచనలే కన్పించడం లేదు. అయితే ఇక్కడ ఛైర్మన్ అభ్యర్థి డాక్టర్ యశోధర మాత్రం అంత వెనుకబడిలేదు. అందుకు కారణం తెలుగుదేశం అసమ్మతి వాదులు, సిపిఎం సభ్యులు ఛైర్మన్ ఓటు కాంగ్రెస్‌కు వేయిస్తుండడమే. అదే సమయంలో 11వార్డు నుంచి 26వార్డు వరకు - ఒక్క భక్తవత్సల నగర్ (20వార్డు) మినహాయించి తెలుగుదేశం సీట కూడా కన్పడడం లేదు. కొండా వీరికి సంబంధించిన 3వార్డులలోనూ కాంగ్రెస్ గెలుపు ఏకపక్షంగా కన్పడుతున్నది. ముస్లిం జనాభా అధికం కావడం వల్ల ఇది జరిగిందనుకొంటే - ఇదే ప్రకారం ముస్లింలు ఎక్కువగా వున్న రంగనాయకులపేట వార్డులో (43) కాంగ్రెస్ పరవ మునిగి పోతున్నది.

పోటాపోటిగా వున్న ఆరు వార్డుల్లో 27 కీలకమైనది. ఆనం వారి దర్బారులో మంత్రి తిమ్మరసు వలె మంత్రాంగం నడిపే చాల నరసింహారావు అష్టకష్టాలు పడుతున్నాడు. ఇరవయ్యేళ్ల కౌన్సిల్ అనుభవం, వార్డులో అనుబంధం - తెలుగుదేశం అభ్యర్థి నూనె మల్లిఖార్జున్‌యాదవ్ పెట్టే డబ్బు ఖర్చు ముందు దండగై పోయాయి. 13వార్డులో సిపిఎం అభ్యర్థి ఎస్.ప్రభాకర్, సిపిఎం నుంచి వచ్చి కాంగ్రెస్ టిక్కెట్ తీసుకున్న ఉపారాణి అనుచరుడు కె. శ్రీధర్‌ల మధ్య పోటాపోటి నెలకొని వుంది. ఇది సిపిఎం కార్యాలయం వుండే వార్డు. దీనిలో ఓటమిని వారు భరించలేరు; తుది వరకు పోరాడుతారు. రియల్ ఎస్టేట్ డబ్బు క్రమ్మ రిస్తున్న దేశం అభ్యర్థి ఎస్.కె. బాషా నోట్లు వదల్బుకోవడం తప్ప ఓట్లు రాబట్ట లేకపోతున్నారు. 14వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి వెంకటేశ్వర్లు తుఫాన్ గాలికి తాటాకువలె ఎగిరి పోయారు. కాంగ్రెస్ రెబల్ ఎస్. చక్రవర్తి - బిజెపి కె. కృష్ణమూర్తిల మధ్య రంజుగా వుంది పోటి. ఫలితం బిజెపికి అనుకూలం కావచ్చు. 17వార్డులో కాంగ్రెస్ రెబల్ పిండి సురేష్ కాంగ్రెస్ అభ్యర్థి కలవకూరు విజయశేఖరరెడ్డికి వూపిరాడనివ్వడం లేదు. వీరిద్దరి మధ్య పోరులో తెలుగుదేశం రథసారథి రెడ్డి రొట్టె మక్క తన్నుకపోయినా ఆశ్చర్యం లేదు. 1వార్డులో తెలుగుదేశం అభ్యర్థిని పడాల జయకుమారి డ్యుయల్ సిపిఎం పి. అన్నపూర్ణమ్మ కార్యకర్తల బలానికి మధ్య కాటా కుస్తీ జరుగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థిని వి. భూదేవమ్మ మంచి అభ్యర్థికాని దేశంతో పోటి పడి నోట్లు వెరజల్ల లేక వెనుకబడి పోయారు. 25వార్డు గిరిజన వార్డు, అయినా అది రణరంగాన్ని తలపింపజేస్తున్నది. తెలుగుదేశం రెబల్ కాకు నుద్యారావు కాంగ్రెస్ అభ్యర్థి బానకి రామయ్యను సవాల్ చేస్తున్నారు. దేశం అభ్యర్థి మచ్చా రమణయ్యకి డిపాజిట్ కూడా దక్కేట్లు లేదు. 34వార్డును సంబంధించి చివరి క్షణంలో దేశం టిక్కెట్ తీసుకొన్న వేలూరు సుబ్బారావు - గతంలో స్వతంత్రుడిగానే గెల్చిన తాను సైకిల్ గుర్తుతో సులభంగా గెలవగలనను కొంటున్నాడు; కాని కాంగ్రెస్ పుట్టా రామకృష్ణారెడ్డికి ఇది పుట్టినిల్లు - ఆయన తండ్రి మిగిల్చిపోయిన వారసత్వం వానవ వార్డులో మిగిలే వుంది. ఆనం వారికి రామకృష్ణారెడ్డిని గెల్పించడం ప్రతిష్ట. కాని మార్వాడీలలో ఇది వరకటి వలె ఆనం ఫాలోయింగ్ లేదు. వారు బిజెపి మైకంలో వున్నారు. అందువల్ల ఇక్కడి ఫలితం వూహించడం కష్టం.

నెల్లూరు వార్డుల్లో గెలుపు ఛాన్స్

వివిధ పార్టీలు గెలవబోయే వార్డులు దిగువ ఇస్తున్నాము.

కాంగ్రెస్	తెదేశం	బిజెపి	సిపిఎం	పోటాపోటీ
11	1	3	2	13
12	4	7	9	14
16	5	41	15	17
18	6		40	25
19	8			27
21	10			34
23	20			
24	22			
26	28			
30	29			
31	37			
32	38			
33	43			
35				
36				
39				
42				
44				

వార్డుల వారీగా గెల్చే అభ్యర్థుల పేర్లు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలోనివి వార్డు సంబర్లు.

కాంగ్రెస్ : బూదూరు ఆరోగ్యస్వామి (11); ఆనం జయకుమార్‌రెడ్డి (12); ఊటుకూరు లక్ష్మయ్య (16); సన్నపురెడ్డి కమలమ్మ (21); మెట్టు శివకుమార్ (23); కోదూరు సునందమ్మ (24); టి. బాల సుధాకర్ (26); కె. అనిత (30); పులిమి శైలజ (31); డాక్టర్ పి.ఎస్.ఆర్.కె. మూర్తి (32), వి.ఇందిరమ్మ (33); సల్మా బషీర్ (35); ఎస్.కె. షఫి (36); సయ్యద్ నందాని బాషా (39); ఎన్. వరసారావు (42); ఉడతా వెంకట్రావు (44).

తెలుగుదేశం: కాకర్ల గురవయ్య (4); కన్నెర ప్రసాద్ (5); మాదాల పెదసుబ్బ రాయుడు (6) వైరిపోగు బుజ్జయ్య (8); ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి (10); కిలారి వెంకటస్వామి నాయుడు (20); జి.

తొరవ 7వ పేజీలో

శ్రద్ధాంజలి



జననం : 1924 — మరణం : 1997

మా అభ్యున్నతిని ఆకాంక్షించే, మా ఇంటి దీపం,
మా హృదయాలలో చెరగని ముద్రవేసిన

వేణుంబాక వెంకటశేషమ్మ గారు

స్వర్గస్తులై మూడు సంవత్సరాలు గడిచాయి. వారిని సంస్మరిస్తూ ...

తృతీయ వర్ధంతి

11.3.2000 నేది శనివారం, నెల్లూరు, చంద్రమౌళినగర్‌లోని మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

భర్త : వేణుంబాక సుందర రాజారెడ్డి

కుమారులు ... కోడళ్లు
శేషాద్రిరెడ్డి ... శారద
సుధాకర్‌రెడ్డి ... మంజుల
జనార్ధనరెడ్డి ... విజయ

కుమార్తెలు ... అల్లుళ్లు
కారంపూడి లలితమ్మ ... గోపాలరెడ్డి
కారంపూడి ప్రమీలమ్మ ... శ్రీనివాసులురెడ్డి

మనుమలు ... మనుమరాళ్లు
సునిత ... సుష్మిత
మాధురి ... తేజ

మనుమలు ... మనుమరాళ్లు
కారంపూడి సురేష్‌రెడ్డి ... కామాక్షి
కారంపూడి చంద్రశేఖరరెడ్డి ... అనూరాధ
కోటంరెడ్డి ప్రతాప్‌రెడ్డి ... ప్రసూన
పుచ్చలవల్లి విజయకుమార్‌రెడ్డి ... ప్రవీణ

బీహార్ గవర్నర్ దురన్యాయం!

బీహార్‌లో ప్రభుత్వ స్థాపనకు ఎన్‌డిఎ నేత నితీష్‌కుమార్‌ను ఆహ్వానించడం ద్వారా గవర్నర్ల వ్యవస్థకే అప్రతిష్ఠ చేకూర్చాడు వినోద్‌పాండే. కేంద్ర ప్రభుత్వంలో సీనియర్ కార్యదర్శిగా రిటైరైన ఆయన గవర్నర్ పదవి సైతం కేంద్ర ప్రభుత్వ ఇష్టాఇష్టాల ప్రకారం నడిచే గుమస్తాగిరి అనుకున్నట్టున్నాడు.

బీహార్ శాసనసభకు తాజాగా జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి లేదా కూటమికి ప్రభుత్వ స్థాపనకు తగిన మెజారిటీ రాలేదు. బిజెపి భాగస్వామిగా గల ఎన్‌డిఏ కూటమికి కేవలం 147 స్థానాలు లభించాయి. లల్లూ ప్రసాద్ నేతృత్వంలోని ఆర్‌జెడి కూటమికి 122 మంది ఎమ్మెల్యేలున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం - 163! ఈ దశలో 23 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్, 10 మంది సభ్యులున్న సిపిఎం, బిఎస్‌పి, ఆర్‌సిపి, ఎంసిసి పార్టీలూ లల్లూ ప్రసాద్‌ను సమర్థించడానికి సమ్మతించాయి. దానితో ఆయన బలం 155కి; ఐదు మంది స్వతంత్ర ఎమ్మెల్యేలను మచ్చిక చేసుకోవడంతో నితీష్ కుమార్ సంఖ్య 151కి పెరిగింది. ఇలా ఇలాలలో ఈ మార్పులు జరుగుతున్న సమయంలో, గవర్నర్ వినోద్‌పాండే హఠాత్తుగా, ఎవరికి చెప్పకుండా, ఎవరితో సంప్రదించకుండా నితీష్ కుమార్‌ను రాజ్‌భవన్‌కు పిలిపించి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేశాడు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధ చర్య; గవర్నర్ పదవిలోవున్న వారు ఇంతటి పక్షపాత ధోరణితో, అక్రమాలకు పాల్పడడం గర్హనీయం.

రాజకీయ పార్టీలకు తగినంత సంఖ్యా బలం లేక, ప్రభుత్వ ఏర్పాటులో అనిశ్చిత స్థితి ఏర్పడినప్పుడు గవర్నర్లు ఎట్లా వ్యవహరించాలో, ఎటువంటి సాంప్రదాయాలు పాటించాలో స్పష్టమైన అనుభవాలున్నాయి. మొన్న 1998 జనరల్ ఎన్నికలలో ఢిల్లీ సర్కార్ ఏర్పాటులోనూ రాష్ట్రపతికి ఇటువంటి పరిస్థితి ఎదురైంది. కె.ఆర్. నారాయణ్ ఎంత హుందాగా, ఎవరి విమర్శలకు తావివ్వకుండా వాజ్‌పాయి ప్రభుత్వాన్ని సమర్థించడానికి ఇష్టపడే పార్టీల వారందరి నుంచి లిఖిత పూర్వక వాగ్దానం స్వీకరించారు; ప్రతిపక్షంలో వుండబోతుండిన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం వంటి పార్టీ నేతలందరినీ పిల్చి మాట్లాడారు. అందరి సమ్మతితో, వివాదం అనేది లేకుండా వాజ్‌పాయిని ప్రధానమంత్రి పీఠంపై ఆసీనుణ్ని చేశారు. బీహార్ గవర్నర్ ఈ తాజా సాంప్రదాయాన్ని పాటించి వుంటేఎంతో బాగుండేది. అయితే ఆయన పూర్తి రాజకీయ వాదివలె, రాజకీయవాదుల ఆదేశాలకు లోబడి ప్రవర్తించి రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవిని అప్రతిష్ఠ పాల్జేశారు.

కేంద్రంలోని తెరవెనుక రాజకీయ పెద్దల చేతిలో కీలుబొమ్మగా మారిపోయాడు. ఎన్‌డిఎ కూటమికి తాబేదారుగా వ్యవహరించాడు. ఉన్నతమైన రాజ్యాంగ విలువలకు, పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలోదకాలిచ్చేశాడు. ఎమ్మెల్యేల బేరసారాలకు సాక్షాత్తు గవర్నరే తెరదీశారు. ఇంతకంటె సిగ్గుచేటైన వ్యవహారం మరొకటి వుండబోదు. ముఖ్యమంత్రి గద్దెనెక్కిన రెండు గంటల్లోనే నితీష్ కుమార్ నలుగురు ఇండిపెండెంట్లను బుట్టలో వేసుకున్నాడు. ఈనెల 10వ తేదిన బీహార్ అసెంబ్లీలో నితీష్‌కుమార్ తన ప్రభుత్వంపై విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నాడు. అదే రోజు ఓటింగ్ కూడా జరుగుతుంది. నితీష్ కుమార్ పూర్వాశ్రమంలో లాలూకు చేలా పేరుమోసిన రాజకీయ గూండా. శాసనసభలో విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టె నాటికి మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన ఎమ్మెల్యేల కోసం డబ్బు సంచులతో గాలింపు మొదలు పెట్టారు. ఓటింగ్ రోజున బీహార్ శాసనసభ రణరంగంగా మారడం ఖాయం. అసెంబ్లీని రక్తసిక్తం చేసి అయినా అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని సమతా - బిజెపిల నేతలు ఆరాటపడుతున్నారు. మనదేశంలో ఎన్నికలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. నేతలకు ప్రజాతీర్పే శిరోధార్యం కావాలి. కానీ దురదృష్టవశాత్తు బీహార్‌లో ఆర్‌జెడికి అనుకూలంగా వచ్చిన ప్రజాతీర్పు, బిజెపికి శిరోభారమైంది. తీరని అవమాన భారంతో అడ్డదారుల్లో అయినా అధికార గద్దె కరవాలన్న ఏకసూత్ర కార్యక్రమంతో రాజ్యాంగాన్ని చెరబట్టింది. గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసి, తన మిత్ర పక్షమైన సమతా పార్టీ నేత నితీష్‌ను అధికార పీఠంపై అధిష్ఠింపజేసి సిగ్గు శరం లేకుండా వికటాట్ట హాసం చేస్తోంది. బీహార్‌లో జరిగిన రాజకీయ అరాచకంపై పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. ప్రతిపక్ష పార్టీలు ఏక కంఠంతో నిరసించాయి. రాష్ట్రపతికి తమ మొరవినిపించారు. కానీ ఈ విషయంలో రాష్ట్రపతి తన విచక్షణాధికారాలను వినియోగించటంలో కేంద్రంపైనే ఆధారపడాల్సి ఉంది. బీహార్‌లో జరిగిన రాజకీయ పరిణామాలపై ఆయన కేంద్రం నుంచే నివేదిక తెప్పించుకోవలసి వుంది. ఇంతటి పాపాన్ని మూటగట్టుకున్న కేంద్రం ఈ విషయంలో రాష్ట్రపతికి కూడా సహకరిస్తుందన్న ఆశ లేదు. అందువల్లనే ఏమో ఆయన కూడా మిన్నకుండి పోయాడు.

మారుతున్న సామాజిక రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సమీక్షించాలని, ఒక రాజ్యాంగ కమీషన్‌ను కూడా ఏర్పాటు చేసిన కేంద్రం, బీహార్‌లో రాజ్యాంగంలోని లొసుగులను, అస్పష్టతను అడ్డం పెట్టుకొని, సాంప్రదాయాలకు నీళ్ళొదిలి రాజకీయ వ్యభిచారానికి పాల్పడటం ఘోరం. ఒకవైపు రాజ్యాంగ సమీక్ష అంటూ పెడబొబ్బలు పెడుతున్న బిజెపి నేతలకు, రాజ్యాంగం పట్ల ఉన్న అంకిత భావం, నైతిక విలువలు, పార్లమెంటరీ సాంప్రదాయాల పరిరక్షణలో ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బీహార్‌లో జరిగిన రాజకీయ సర్కస్‌తో తేటతెల్లమై పోయింది. ఒకవైపు నీతులు చెబుతూ మరోవైపు గోతులు తీసే నైజం తమకూ ఉందని బిజెపి పెద్దలు ఘనంగా చాటుకున్నారు. ప్రజాస్వామ్యానికి పాతరవేశారు.*

50 ఏళ్ళక్రితం ఈ వారం

10.3.50

వెల: 0-2-0 పేజీలు: 10

నెల్లూరు ముచ్చట్లు

కలెక్టర్ మలయప్పన్ జారీచేసిన వుత్తర్వు సారాంశం:

1359, 60ఫసలీలలో నెల్లూరు జిల్లాలో వరి, చోళం, కంబు, రాగి, కొర్ర, సమాంబ, వరిగ, మొదలగు ధాన్యములు పండించే రైతుగాని, మక్తాకు తీసుకున్న వారు, మక్తాపుచ్చుకున్న వారు గాని తమ తమ వద్ద వున్న ధాన్యపు నిల్వలు నెల్లూరు, కోవూరు తాలూకాల వారు మొదటి కారు 15-3-50 రెండవ కారు 15-6-50లోగా మెట్టతాలూకాల వారు 15-4-50లోగా వారి వారి తాలూకా సప్లయి ఆఫీసర్లకు తెలియజేయవలెను.

2ఎకరాల మాగాణిగాని, 5ఎకరాల మెట్టగాని సాగుచేయు వారికి యీ ఉత్తర్వు అన్వయించదు. రెండు కలిసి 5 ఎకరాలకు మైబడిన యెడ వర్తించును.

గూడూరులో 144 సెక్షన్

7.3.50 నుండి ఒక నెల రోజుల వర్కు గూడూరు తాలూకాలోని రైల్వే, గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీ మైకాగనులు, కంపెనీలు, ఫ్యాక్టరీలలోని శ్రామికులు, ప్రజాశాంతికి భంగకరంగా, రైల్వే సమ్మెలు ఆర్గనైజ్ చేయుట, బహిరంగంగా గాని, అంతరంగికంగా గాని సభలు జరుపుట, వుత్సవాలు, ప్రదర్శనాలు వగైరా కార్యకలాపములు నిషేధిస్తూ, గూడూరు స్పెషల్ సబ్ మేజిస్ట్రేటు శ్రీ. కె.సి. వీరభద్రయ్య బి.ఎ. గారు 7తేది 144 సెక్షన్ జారీచేసిరి.

కావలి కాలెజి

కావలి సెకండరీ గ్రేడు కాలేజీ కొరకు తీవ్ర ప్రయత్నాలు జరుగుచున్నవి. పుచ్చలపల్లి హరిశ్చంద్రారెడ్డి ప్రభృతులు గట్టిగా పనిజేస్తున్నారు. ఇప్పటికి 49,817 రు.మాత్రం చందాలు వాగ్దానం గావింపబడినవి. మరో యిద్దరు చెరి ఒక ఎకరా పొలమిచ్చారు. ఇంకా చాలా మొత్తం రావలసి యున్నది. ఉదార హృదయులందరూ చెయిజాచిన గాని యిట్టి కార్యములు కొనసాగవు. ప్రతివారం యీ చందా పట్టీలు ప్రకటింపబడును. ఎల్లరూ సహాయపడుదురుగాక.

వెంకటగిరి పూర్ హౌస్

సంస్థాన పూర్వీకులు కల్చెడు గ్రామాన్ని కొని, దాని వరుమానంతో వెంకటగిరి పూర్ హౌస్‌ను ప్రతినిత్యం కొంత మంది అనాథలకు తిండిపెట్టే యేర్పాటు జేశారు. ఆ కలిచేడులో తర్వాత అమిత విలువగల మైకాగనులు లభ్యమైనవి. ఈ పూర్‌హౌసు ట్రస్టీగా వుంటే రాజాగారి

తరువాయి 10వ పేజీలో

జనవాణి

అన్నదాతలను ఆదుకొనే వారేరి?

జిల్లాలో కరవు బారినపడి 22వేల ఎకరాల్లో పంట ఎండిపోతే, 33వేల ఎకరాల్లో పంట గతవారంలో కురిసిన అకాల వర్షానికి దెబ్బ తినిపోయింది. పంటవేసిన రైతులు, వేయని రైతులు ఇరువురు నష్టపోయారు. జిల్లాలో కరవు ప్రాంతంగా గతంలో ప్రకటించారె తప్ప రైతులకు చేసిన సహాయమేదీ లేదు. వర్షాలకు దెబ్బ తిన్న పంటను జిల్లా మంత్రి, కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారేకాని సహాయ ప్రకటనేది వెలువడలేదు. సహాయ ప్రకటన వెలువడినా సాయం అందచేతలో అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. కరవు, అకాల వర్షం బారినపడి దెబ్బ తిన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.

గూడూరువారిపాలెం ఈ. వెంకురెడ్డి

వివేకానందరెడ్డి ఏకపక్ష వైఖరి

నెల్లూరులో కాంగ్రెస్ పార్టీ ఆనం కుటుంబ కాంగ్రెస్‌గా మారిపోయింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎక్కడుందో తెలియని వారికి సైతం మునిసిపల్ ఎన్నికల్లో వివేకానందరెడ్డి కౌన్సిలర్లుగా టిక్కెట్లు ఇచ్చారు. పార్టీని ఏళ్లతరబడి నమ్ముకొని వున్నవాళ్లను తృణీకరించారు. దీనివల్ల పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీని వదలిపెట్టి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మునిసిపల్ టిక్కెట్ల పంపిణీలో వివేకానందరెడ్డి పార్టీ అగ్రనాయకుల మాటలు సైతం ఖాతరు చేయక పోవడం విచారకరం. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఏక పక్ష వైఖరి వల్ల నెల్లూరుటౌన్‌లో కాంగ్రెస్‌పార్టీ దెబ్బతినిందనాలి.

నెల్లూరు జైఆంధ్రాగౌస్‌మొహియుద్దీన్

బడ్జెట్ అసంతృప్తికరం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఒనగూడిన ప్రయోజనం ఏమీ లేదు. నిత్యావసర వస్తువుల ధరల పెంపు సామాన్య ప్రజల జీవనం మరింత అధోగతి పాలు చేస్తుంది. గ్యాస్ సిలిండర్, కిరసనాయిల్, డీసల్ రేట్లు పెంపకం మధ్య తరగతియులను కృంగదీస్తుంది. ఇప్పటికె పెరిగిన రేట్ల ప్రకారం ఇన్‌కంటాక్స్ మినహాయింపు లక్ష రూపాయలకు మించి పెంచాల్సింది. మోడ్‌వ్యాట్ స్థానె సెన్‌వ్యాట్ పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల వివిధ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతాయి. సింగిల్ పాయింట్ టాక్స్ పద్ధతి ఈసారి కూడా చోటు చేసుకోలేదు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లకుధరలు తగ్గిస్తె అది ఉన్నతాదాయ వర్గానికి మేలు కాని సన్నజనానికి ఏం ప్రయోజనం?

నెల్లూరు పొమ్మిన సుబ్రహ్మణ్యాల

రైల్వే మంత్రికి అభినందనలు

ఇది వరలో కేంద్ర ప్రభుత్వంలోని రైల్వే మంత్రులందరూ ఛార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం వేసిన వారే. కాని ప్రస్తుత రైల్వే మంత్రి మమతా బెనర్జీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఎంతో ఊరట కల్గించింది. శాఖ అభివృద్ధికి స్వయంగా నిధులు సమకూర్చుకోవాలన్న ఆమె ప్రతిపాదన ఎంతో ఉత్తమమైనది. ఎన్నో పట్టణాల్లో రైల్వే ఆస్తులను ఆక్రమణదారులు దురాక్రమించుకోగా, కొన్ని ఖాళీగాపడి వున్నాయి. పనివాళ్లకు, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, కార్గిల్ వీరజవాన్ల కుటుంబాలకు ఉద్యోగాలకు, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక రాయితీ హర్షించతగ్గ విషయాలు. చక్కని బడ్జెట్ ప్రవేశపెట్టిన రైల్వే మంత్రికి అభినందనలు.

నెల్లూరు గునుపాటి వేణుగోపాల్

ముద్దాయిలకు ఎస్‌పిజి భద్రత

రాజకీయ నాయకులకు కల్పిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు భద్రత మూలంగా

తరువాయి 10వ పేజీలో

రైతులను ఆదుకుంటా!

వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నై. కరవుతోపంట లెంతపోయిన రైతులను ప్రభుత్వం ఏరీతిగా ఆదుకొంటుందని జిల్లా కలెక్టర్

కలెక్టర్ హామీ!

శ్రీలక్ష్మి హామీ ఇచ్చారు. 3తేదీ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. వర్షం మూలంగా 484 గ్రామాల్లో 33వేల 17 ఎకరాల్లో పంట దెబ్బతినింది. దెబ్బతిన్న వాటిలో వరి, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలున్నాయి. కరవు మూలంగా 22వేల ఎకరాల్లో పంటను రైతులు నష్టపోయారు. మొత్తం మీద జిల్లాలో 60కోట్ల రూపాయల విలువైన పంట నష్టం పోయాం. ఈ వివరాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాం. వారం రోజుల్లో ప్రభుత్వం సహాయం ప్రకటిస్తుంది. ప్రస్తుతం అమలులో ఉన్న నియమం ప్రకారం వరి, వేరుశనగ, మినుము, పొద్దుతిరుగుడు పంటలకు హెక్టారుకు 2వ్యు; మిర్చి, పొగాకు, పుచ్చకాయ పంటలకు 1250; జొన్నకు 750 రూపాయల

తొరవ ఐవ పేజీలో



మోడరన్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శననిస్తున్న విద్యార్థులు.

వార్డుల్లోపేరులై పారుతున్న ధనం, మద్యం!

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు గతంలో ఎన్నడు లేనంత ఉద్రిక్తంగా, ఉద్విగ్నంగా ధనబలంతో మద్యం మరంతో జరుగుతున్నాయి. 44వార్డుల్లో ఏ వార్డులో చూసినా డబ్బు, మద్యం ఏరులై పారుతున్నాయి. ఈ రేపు ఎన్నికల్లో కనీవినంత డబ్బు ప్రభావం ముంచెత్తనుందా లేదు.

నెల్లూరు టౌన్‌లో మొత్తం మీద ఒక్కొక్క వార్డులో కనీసం రెండు ప్రధాన పార్టీల కౌన్సిలర్లు కనీసం ఆరు లక్షల రూపాయలకు పైగా వ్యయం చేస్తున్నారు. ఒక మోస్తరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా మూరు లక్షల ఖర్చును వెనుకాడటం లేదు. మూడు నాలుగు వేల ఓట్లకు మించని వార్డుల్లో ఇన్ని లక్షలు ఖర్చుపెట్టే తెగింపు ధోరణికి కౌన్సిలర్ అభ్యర్థులు రావడం విచిత్రంగా వుంది. గత కౌన్సిల్ పాలకవర్గం నుంచి ఇన్నభూమి కాంట్రాక్టుల పుణ్యమా అని కౌన్సిలర్ పదవికి ఏపరిశీలంగా క్రేజ్ పెరిగిపోయింది. నెల్లూరులో 44 వార్డుల్లో మొత్తం మీద పది రోజుల ఎన్నికల ప్రచార ఖర్చు మూడు కోట్ల రూపాయలకు మించిపోవచ్చునన్నది ఒక అంచనా. ఎన్నికల ప్రచారం కూడా పూర్తి వ్యాపార ధోరణిలోని సాగుతోంది. అభ్యర్థుల వెంట తిరిగే అనుచరగణానికి ఆరు గంటల కాలానికి వంద రూపాయలు కూలి, ఒక క్వార్టర్ బాటిల్ బ్రాందీ సమర్పించు కుంటున్నారు. టిఫిన్, భోజనం ఖర్చులు అదనం. మందు తాగని వాడికి 25 రూపాయలు ఎక్కువగా ఇస్తున్నారు. చిన్న పిల్లలకు రోజుకు 30 రూపాలు లెక్కన కూలి ఇస్తూ ప్రచారం చేయించుకుంటున్నారు. అభ్యర్థుల రక్త సంబంధీకులు 25వార్డుల్లో అభ్యర్థుల వెంట తిరిగేది ఈ కాంట్రాక్ట్ కూలి జనాలే.

44 వార్డుల్లో ఖర్చు 3 కోట్లకు మించుతోంది!

మినహాయిస్తే, వారి వెంట తిరిగే వార్డలో నూటికి 90 మంది కూలికి పనిచేసే కార్యకర్తలే కావడం గమనార్హం. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాంగ్రెస్ అభ్యర్థి తిరిగి ప్రచారం చేసి, మధ్యాహ్నం రెండు గంటల నుంచి తెలుగుదేశం వాళ్లతో తిరుగుతున్నారు. పొదలకూరు రోడ్డు, ఏసి నగర్, రంగనాయకులపేట, సంతపేట, రామలింగాపురం, హరనాథ పురం ప్రాంతాల్లో అయితే, ఎన్నికల ప్రచార కూలీలు కాంట్రాక్టు పద్ధతి మీద దొరుకుతున్నారు. పది రోజుల పాటు ఒకే అభ్యర్థితో 40 మంది తిరిగితే, 50వేల రూపాయల దాకా ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. నెల్లూరులోని దాదాపు డివిజన్ కట్టి, నరసింహపురంలోని ఎక్సైజ్ గోడౌన్ నుంచి చీప్‌లిక్కర్ తరలిస్తున్నారు. 10రోజుల్లోని ఎక్సైజ్ శాఖలో అదనంగా ఒకటిన్నర కోట్ల విలువ చేసే చీప్ లిక్కర్ అమ్మకాలు జరిగాయి. ముఖ్య, గురువారాల్లో టౌన్‌లోని బ్రాందీ షాపులన్నీ మూసివేయాలని ఆదేశాలు ఉండటంతో, సరుకును ఇబ్బడి ముబ్బడిగా రహస్య ప్రదేశానికి తరలిస్తున్నారు. జెండాపేట, చిన్నబజారు, పెదబజారు ప్రాంతాల్లో ఎన్నికల పుణ్యమా అని చిర్యానీ దుకాణాలు, డ్యులు పొగుకుంటున్నాయి. గగుటున ఒక్కొక్క చిర్యానీ దుకాణం రోజుకు 10వేలకు తక్కువ కాకుండా అమ్మకాలు చేస్తున్నారు. 39వార్డు కౌన్సిలర్ సందాని బాషా అయితే చిర్యానీ సెంటర్లుగా పెట్టేశారు. 38వార్డులో కూడా పరిస్థితి మూరు బ్రాందీ సీసాలు, ఆరు చిర్యానీ పొట్లాలుగా ఉంది. ధన ప్రభావం మూరు లక్షలకు మించిపోయిన వార్డులో 1,2,5,6, 13,16,17,20,27,38,39,40,44 వార్డులున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో 25 నుంచి 30వేల ఖర్చుతో ఎయిటపడ్డ కౌన్సిలర్లు ఇప్పుడు దాచిపెట్టిన డబ్బు మొత్తం ఇప్పుడు జనాలకు దోచిపెట్టాల్సి వస్తోంది. రెండు పార్టీల కార్యకర్తల్లో చాలా వరకు అంకితభావంతో కృషి చేసే తత్వం పూర్తిగా లోపించింది. కాసులు విదల్చందే కార్యకర్తలు కాలు బయటపెట్టడం లేదు.

ఇంతట అస్పష్టమైన రాజకీయ వాతావరణాన్ని గతంలో తాము ఎనాడూ చూడలేదని సీనియర్ కౌన్సిలర్లు చెపుతున్నారు. మంటున్నారు. ఇక బుద్ధి ఉంటే ఎన్నికల బరిలో పోమని చెబుతున్నారు. కౌన్సిలర్ పదవంటే కాసులు కురిపించే ఆక్షయపాత్ర అన్న భావన ఉండబట్టే అభ్యర్థులు తెగించి ఒకటి రెండు కోట్లు ఖర్చుపెట్టి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈ రేపు ఎన్నికల్లో ప్రత్యేకంగా కొట్టొచ్చినట్లు కనపడే ఎంతటి ఫైర్ బ్రాండ్ అభ్యర్థులకు ఆర్థిక బారం లేక పోవడం. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ యశోధర దగ్గరకు పోయి డబ్బులు అడిగే కాంగ్రెస్ కౌన్సిలర్ లేరు. వారితో ఆమెకు పరిచయాలు కూడా లేవు కౌన్సిలరు ఫైర్‌కు అభ్యర్థి తమ వార్డులో పర్యటనకు వచ్చినప్పుడు ఆమెను పలకరించాల్సిందే తప్ప, ఆ తర్వాత వ్యవహారమంతా వివేకానందరెడ్డిదే. ప్రత్యర్థులు పెరుతున్న ఎన్నికల ఖర్చులను గమనిస్తున్న వివేకా, తమ పార్టీ వాళ్లకు కూడా ఎప్పుడ

తొరవ ఐవ పేజీలో

అనూరాధ గెలుపు - 'బాబు'కు ఇష్టంలేదా!

తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగం నెల్లూరులో తెలుగుదేశం అభ్యర్థి అనూరాధ గెలుపును ఆయన మనస్ఫూర్తిగా కోరుతున్నారా లేదా అన్న అనుమానాలకు తెరదీసింది. రాష్ట్రంలో మరే బహిరంగ సభలోనూ ప్రసంగించని విధంగా అభ్యర్థి భర్త గురించి వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రచారంలో రమేష్ రెడ్డితో తిరిగితే నీకు చెడ్డ పేరు వస్తుందంటూ ముఖ్యమంత్రి చెప్పడంతో సభకు హాజరైన జనం ఒక్కసారిగా నివ్వెర పోయారు. ముఖ్యమంత్రి ప్రసంగంతో రమేష్‌రెడ్డి నైతికంగా దెబ్బతిన్నట్లయ్యింది. ఆయన వ్యాఖ్యలు ఎన్నికల ప్రచారంపైన, కార్యకర్తలపై కూడా తీవ్ర ప్రభావం చూపాయి. తెలుగుదేశం అనుమతి వర్గంలో అసందానికి అంతు లేకుండా పోయింది. మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి అంటే అసలు ఇష్టం లేనట్టుంది. మంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి ఇతర ఎమ్మెల్యేల వత్తిడితో గత్యంతరం లేక రమేష్‌రెడ్డి సతీమణి అనూరాధకు టిక్కెట్ ఇచ్చిన విషయం, 4తేది ఏఆర్ హైస్కూల్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి చేసిన ఉపన్యాసంతో స్పష్టమై పోయింది. తనను ప్రక్కనే పెట్టుకొని ముఖ్యమంత్రి తన సతీమణికి సభాముఖంగా నీతులు చెప్పడంతో రమేష్‌రెడ్డి ముఖం కందగడ్డలా తయారై పోయింది. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రమేష్‌రెడ్డి వీరు, మీరు వీరు. రమేష్‌రెడ్డితో తిరిగితే మీకు చెడ్డ పేరొస్తుంది. త్వరలోనే అప్రతిష్ట పాలవుతారు. నెల్లూరులో మీ గెలుపుపై సందేహం లేదు. నూరు శాతం గెలుపు మీదే. కాని మునిసిపల్ వ్యవహారాల్లో ఆయన్ను జోక్యం చేసుకోనివ్వకండి. మీరు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోండి, ఎదగండని అనూరాధకు సలహా యిచ్చారు. పట్టణాన్ని బాగు చేయాల్సిన బాధ్యత మీ మీద వుంది. రమేష్‌రెడ్డి కంటే మీరు మంచి నిర్ణయాలు తీసుకోగలరు. బాగా పనిచేయగలరని నాకు తెలుసు. నేను నిర్మొహమాటంగా మాట్లాడుతున్నాను. మనసులో ఎటువంటి దురుద్దేశం పెట్టుకొని ఈ మాటలు అనడం లేదు. రమేష్ రెడ్డి అనూరాధను స్వంత్రంగా ఉండనిస్తే ఆయనకు, నాకు, అందరికీ గౌరవ మన్నా రాయన.

ఎన్నికల్లో పార్టీ తరపున కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రవర్తనా నియమావళి గూర్చి చెప్పి. నాకు సీట్లు కాదు ముఖ్యం; ప్రజాసేవ. ప్రజాజీవితంలో క్రమశిక్షణతో అదర్శంగా, నిరాడంబరంగా, నిజాయితీగా జీవించివచ్చారు ప్రజల మన్ననలు పొందగలుగుతాం. పేదవారి కోసం పనిచేయండి, ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీకి అండగా వుంటున్న మహిళల సమస్యలు పరిష్కరించండి. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పర్చకుండా, ఏడాదికోసారి ఆస్తులు ప్రకటించండి. ఎన్నికల ఫలితాలు 11తేది ప్రకటిస్తారు. 12తేది ఆరుగంటలకి పార్టీ కౌన్సిలర్లు రోడ్డపై వుండాలి. వారి వారి వార్డుల్లో చెత్త, మురుగు సమస్యలేకుండా

రమేష్‌రెడ్డిని ఎందుకు అవమానించినట్టు ?

ఎన్నికల కోసమే 'కోత'కు వాత

పదిరోజుల నుంచి పవర్ కట్ లేదు. పగలు, రాత్రి ఎడుదల లేకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తున్నారు. ఒక వడ్డతిపాడు లేకుండా, చెప్పాపెట్టకుండా రోజుకి అరడజను సార్లు కరెంట్ తీసేసి సతాయిస్తుండిన విద్యుత్ బోర్డుకు వున్నట్టుండి జనంపై ఇంత దయ ఎందుకు కల్లిందో - పూహించడానికి మేధావి తనం అవసరం లేదు. మునిసిపల్ ఎన్నికలయ్యే

నెల్లూరుసంగతులు

వరకు ఈ దయ, జాలి, కరుణ వారిలో పుష్కలంగా వుండాయని మెద్దు బుర్రలకూ అర్థమై పోతుంది. జనం ఏమను కొంటారో పనే వెరపులేకుండా, ఇంత పచ్చి మోసానికి పాల్పడటం చంద్రబాబుకే చెల్లింది.

చంద్రప్రభన్‌కుకొత్తఅందాలు

పాయిదాలా మందిరం పిలో పాతెళ్ల క్రితమే నిర్మించిన చంద్రభవన్ డిలక్స్ లాడ్జి కొత్త కొత్త మెరుగులు దిద్ది, కొత్త పన్నెలు వేసి "మాన్‌సా" పేరుతో మళ్ళి ప్రారంభించారు. నెల్లూరులో ఒకప్పుడ్ ఇదే మంచి హోటల్, తర్వాత పోటీకి తట్టుకోలేక మూతపడిపోయింది. ఇన్నేళ్ల తర్వాత చంద్రభవన్ కుటుంబీకులే దీనికి ప్రాణం పోశారు. క్రిస్టర్ సుఖాలు, హెల్తెంట్ల త్రయం, ఆకర్షణీయమైన ఫర్నీచరీలతో భలేగా తయారైంది మాన్‌సా హోటల్.

సిఫార్సులకు నో ఎంట్రి

"మునిసిపల్ రాజకీయం సమస్తం నీ స్వంతం; ఆ బరువు నువ్వే మెయ్యాలి తప్పు నేను జోక్యం చేసుకోను" అని చెప్పి నప్పటికీ అక్కడక్కడా ఒకటి రెండు సిఫార్సులు చేశారు నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు. కాని ఆ సిఫార్సు చీటీలను సింపుల్‌గా చెత్తబుట్టలోకి విసిరేశాడు వివేకానందరెడ్డి. అయితే జనార్దనరెడ్డి దీన్ని సీరియస్‌గా పరిగణించడం లేదు.

తొరవ ఐవ పేజీలో

అకాల వర్షాలతో రైతుకు 100 కోట్లపైనే నష్టం!

ప్రకృతి కన్నెర్రకు గురైన జిల్లా రైతాంగం కార్చేందుకు కన్నీరు కూడా లేని దీనావస్థలో ఉంది. గత ఏడాది వర్షాలు లేక మెట్ట ప్రాంతాల్లో కరువుకాటుకు గురైన రైతాంగం బ్రతికే దారిలేక అల్లాడిపోతే, అరకొర నీళ్లతో అష్టోసష్టో చేసి పంటలు పండించుకున్న డెల్టా ప్రాంత రైతులకు అకాల వర్షం యమపాశమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో 58కోట్ల రూపాయల విలువైన పంటను రైతులు నష్టపోయారని అధికారులు లెక్కలు తేల్చారు. కానీ వాస్తవంలో వంద కోట్ల రూపాయలకుపైగానే అకాల వర్షాలకు పంట నష్టం జరిగిందని అంచనా. జిల్లాలో దాదాపు 30వేల ఎకరాలలో వరిపైరు కోత కోసి, నూర్పిళ్లకు సిద్ధంగా వున్న తరుణంలో వర్షం రావడంతో నానిపడి పోయి, మొలకెత్తింది. పంట చేతికంది వస్తుందనుకున్న దశలో జరిగిన ఈ దారుణంతో రైతాంగం తల్లడిల్లి పోయింది. నెల్లూరు, కోవూరు, విడవలూరు, అల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, సంగం మండలాల్లో అకాల వర్షాల కారణంగా ఎక్కువ పంట నష్టం జరిగింది. నార్లు పోసింది మొదలు, పంటకోత కోసే వరకు సాగునీర్ల కోసం రైతులు పడ్డ బాధలు వర్ణనాతీతం. ఇంత కష్టపడి ఆరుగాలం శ్రమించి పండించుకున్న పంటను వర్షం నాశనం చేసింది. వరిపైరు కాక, ఇతర పంటలు కూడా ఆరు వేల ఎకరాల్లో అకాల వర్షం వల్ల దెబ్బ తిన్నాయి. ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లి, సొమ్మసిల్లి పోతున్న రైతులను ఆదుకొనే నాయకులు, ప్రభుత్వాలు లేకపోయినా - రైతుకు జరిగిన నష్టం

సర్కారీ సాయం ఉత్తుత్తిదేనా?

అంచనాలకు మాత్రం మన సర్కారీ సిబ్బంది ఆఘమేఘాల మీద పరుగులు తీస్తుంటారు. ఈ పరిలోనే జిల్లాలో 21వేల మంది రైతులు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్నారని తేల్చారు. ఇందులో 10వేల మంది సన్నకారు రైతులని తేల్చారు. జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతాంగానికి సహాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల నెల్లూరు పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారు. తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మేంత అమాయకంగా రైతులు లేరు. జిల్లాను గత 50ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కరువు కాటేస్తే పైసా సహాయం విదిలించలేదు. మొత్తం 44 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినా పిసరంత సహాయం జరుగలేదు. కరువు రైతులకు సహాయంపై మాత్రం, జిల్లా పరిషత్, జిల్లా అభివృద్ధి మండలి సమావేశాలలో ఉపన్యాసాల మీద ఉపన్యాసాలు మాత్రం దంచి పారేశారు. ఇటువంటి పరిస్థితుల్లో అకాల వర్షాల బారినపడ్డ రైతాంగానికి ప్రభుత్వం సహాయం చేస్తుందనుకోవడం అమాయకత్వమే.

వెంకటగిరికే జీవితం అంకితం

సంసారావుపేట ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మొదటిసారిగా వెంకటగిరి వచ్చిన నేదురుమల్లి జనార్దనరెడ్డికి ఘనస్వాగతం లభించింది. పూరి పాలెమెడ్ల నుంచి మేళతాళాలు, టపాసులు, బాణా సంచా మోతల మధ్య పార్టీ కార్యకర్తలు, నాయకులు తీసుకొచ్చి మండలాధ్యక్ష ప్రవేశద్వారాన్ని, ఎం.ఆర్.ఓ భవనాన్ని జనార్దనరెడ్డి చేత ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జనార్దనరెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. నాకు రాజకీయ జన్మనిచ్చింది వెంకటగిరి. నేను ఎమ్మెల్యే అయినా, మంత్రినైనా, ముఖ్యమంత్రినైనా ఆ గౌరవం వెంకటగిరికే

కొరవ 8వ పేజీలో

బుచ్చి 'దీపంలో' మోసం

బుచ్చిరెడ్డిపాళెం మండల పరిషత్ కార్యాలయంలో అవినీతి పంది కొక్కులు రెచ్చిపోయి ఎక్కువైపోతున్నాయి. [illegible] ఈ కార్యాలయంలో 'దీపం' పథకం [illegible] భాగోతంలో పది మంది సస్పెండ్ అయినా ఇంకా ఈ కార్యాలయంలో పనిచేసే వారిలో [illegible] రాకపోవడం విశేషం. సస్పెండ్ దారా వసూలు చేశారు. ఎస్.సి. ఓవర్లు, లబ్దిదారుల జాబితా మాత్రం డిఆర్‌డిఏ కార్యాలయానికి వెళ్లగా, 50వేలు మాత్రం [illegible] తెలిసింది. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే [illegible] అసలు దీపం పథకం కథా కమామిషు తెలుసు కొందామనే ఉత్సాహంతో [illegible] తనిఖీ చేయగా అసలు విషయం బయట పడింది. దీంతో పత్రికలో [illegible] ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్న వారిని [illegible] తమకు ఏమీ తెలియదని చెప్పడంతో ఆయన నోరు వెళ్లబెట్టారు. [illegible]

ఇంకా బుద్ధిరాని అధికారులు

[illegible] దీపం పథకానికి మొదట 50వేలు [illegible] 1000 మందికి [illegible] 700 మందికి [illegible] 300 మందికి [illegible] దాదాపు 50వేలు [illegible] కలెక్టర్ [illegible] ఈ 50వేలు [illegible] కలెక్టర్ దృష్టికి [illegible]

పాయిఖానాల్లో 'అవినీతి' కంపు

వరికుంటపాడు మండలంలో పేద వర్గాలకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం, మండల పరిషత్ అధికార్లకు వరప్రసాదమైంది. గ్రామీణ పారిశుధ్య పథకంలో భాగంగా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో నిర్మించే మరుగుదొడ్ల పథకంలో అధికార్లు చేతివాటం ప్రదర్శించి [illegible] ఉన్నారు. [illegible] కట్టకపోయినా కట్టినట్లు ధృవీకరించే ఫోటోలు ఆధారంగా ఆ మండలానికి మంజూరైన మరుగుదొడ్ల నిధులు అవినీతి మయమై కంపు కొడుతున్నాయి. అధికార్లు మండలంలో [illegible] మంజూరైన మరుగుదొడ్ల [illegible] ఫోటోలు తీసుకొని ఆయా గ్రామ [illegible]

ఈ పథకం కింద లబ్దిదారుని వాటా కింద 5 వందలు [illegible] ఆ మొత్తంతో కలిపి [illegible] మంజూరు చేస్తుంది. [illegible] ఫోటో [illegible] మరుగుదొడ్ల [illegible] ఫోటో [illegible] వెయ్యి రూపాయలు [illegible] లబ్దిదారుని [illegible] ఫోటో [illegible] లబ్దిదారుల్ని తీసుకొచ్చి, ఫోటో తీయడం, [illegible] బ్యాంక్ దగ్గర [illegible]

జిల్లావార్తలు

రైతుల నోట్లో మట్టి కొట్టిన అకాల వర్షం

వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రైతులు [illegible]

కొరవ 11వ పేజీలో

అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత

జమీన్‌రైతు
తెలుగు వార పత్రిక

ఆధ్యాత్మిక పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన శతాబ్ది బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరగోరే వారికి నూతన శతాబ్ది కానుకగా అర్వాత్ ట్రావెలింగ్ అలారం టైంపీస్ అందజేయబోతున్నాం. 1999 డిసెంబర్ 1 తేది నుంచి 2000 మార్చి 31 లోపల చందాదారులుగా చేరేవారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.100ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు

అదనంగా అంతే విలువ కల్గిన అర్వాత్ ట్రావెల్ క్లాక్

మీరు చేయవలసిందల్లా ...

- రూ.100లు చెల్లించి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు కాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు సరఫరా జరుగుతుంది.
- అదనంగా రూ.100లు విలువ గల అర్వాత్ ట్రావెల్ క్లాక్ కానుకగా అందజేయ బడుతుంది! అంటే మీరు చెల్లించే చందా మొత్తం మీకు తిరిగి వచ్చేస్తుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.1999 నుంచి 1.4.2000 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకుకూడా ఈ కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఎన్ని చందాలైనా చెల్లించవచ్చు. వారందరికీ పత్రిక పంపుతాము. కానుకా అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండేవారికి అదనపు పోస్ట్ ఖర్చులు కూడా మేమే భరిస్తాం.
- చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి; ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. పోస్టులో అలారం టైంపీస్ పంపడం సాధ్యం కాదు.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక - జమీన్‌రైతు పత్రిక

అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత కానుక ● అద్భుత

నెల్లూరు ఎన్నికల్లో

జనార్ధనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్మెల్యే నేదురుమల్లి జనార్ధనరెడ్డి 7తేది నెల్లూరు వచ్చారు. నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న డాక్టర్ పల్లంరెడ్డి యశోధర తరఫున ప్రచారం చేశారు.

ఇళ్లమంత్రి ఇక్కడే వున్నారు

ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి ఫిబ్రవరి 28తేది నెల్లూరు వచ్చారు. నెల్లూరు, కావలి, గూడూరు మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తూ ఇక్కడే వున్నారు. 6తేది నుండి పార్టీ అభ్యర్థులకు అవసరమైన ద్రవ్య సహాయం చేస్తూ బిజీగా వున్నారాయన. ఫలితాలు ప్రకటించాక హైదరాబాదుకు తిరుగురైలెక్కుతారు.

కాంగ్రెస్ ర్యాలీ

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి ఊపు తెస్తూ 7తేది ఎమ్మెల్యే వివేకానందరెడ్డి నేతృత్వంలో జరిగిన ర్యాలీ విజయవంత మయ్యింది. వేలాది పార్టీ కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయక నాలుగు గంటల పాటు పురవీధుల్లో పార్టీ అభ్యర్థులకు జైకొడుతూ తిరిగారు. ర్యాలీ ప్రారంభమైన విఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో కార్యకర్తల నుద్దేశించి మాజీ ముఖ్యమంత్రి, నరసారావు పేట ఎమ్మెల్యే జనార్ధనరెడ్డి మాట్లాడారు. రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు విష్ణువర్ధన్‌రెడ్డి, పసల పెంచలయ్య, డిసిసి నేత సివి. శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ యశోధరకు టానిక్‌లా పనిచేసిందనాలి.

టిడిపి ర్యాలీ

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థిని తాళ్లపాక అనూరాధకు మద్దతుగా 7తేదీ ఆ పార్టీ కూడా ర్యాలీ నిర్వహించింది. ఎబిఎం గర్ల్స్ స్కూల్‌లో ర్యాలీ ప్రారంభ సందర్భంగా మాత్రమే మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి కనిపించారు. రమేష్‌రెడ్డి తన భార్యకు తోడుగా ర్యాలీ ముగిసేవరకు వెన్నంటి వున్నారు. ర్యాలీలో సినీ నటి శారద, అభ్యర్థి అనూరాధ కూడా సైకిళ్లు తొక్కారు. పది అడుగుల తర్వాత దిగేసి వ్యాన్ ఎక్కేశారు.

ఓట్ల లెక్కింపు డికెడబ్ల్యు కాలేజీలో

నెల్లూరు మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు 11తేదీ ఉదయం 8గంటలకు డికెడబ్ల్యు కాలేజీలో మొదలవుతుంది. 11 గదుల్లో 109 టేబుల్స్ వేసి, రౌండ్‌కు 11వార్డుల ఓట్లను లెక్కిస్తారు. 363 మంది ఉద్యోగులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఛైర్మన్ ఫలితం వెలువడేసరికి అర్ధరాత్రి దాటుతుంది. కావలి మునిసిపల్ ఓట్ల లెక్కింపు ఎబిఎం కాలేజీలో, గూడూరు లెక్కింపు డిఆర్‌డబ్ల్యు కాలేజీలో జరుగుతుంది.

ఎన్నికల పరిశీలకులు

మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేసే కౌన్సిలర్, ఛైర్మన్ అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలించేందుకు పరిశీలకులుగా సెక్రటరి యేట్‌లోని ఐఎఎస్ అధికారి ఊర్మిళా సుబ్బారావును, ఐఎఫ్ఎస్ అధికారి మాణిక్యరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అధికారు లిద్దరూ ఉదాసీనంగా వ్యవహరిస్తుండటట్టే పోటీ చేస్తున్న అభ్యర్థులు విపరీతంగా డబ్బు ఖర్చుపెడుతున్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యేలు

జిల్లాలోని 11 మంది ఎమ్మెల్యేలు మునిసిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగు దేశం ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, పరసా రత్నం, మూడు మునిసిపాలిటీల్లో ప్రచారం చేయగా, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కావలి, ప్రసన్నకుమార్‌రెడ్డి గూడూరుకు పరిమితమయ్యారు. వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కావలిలో, దుర్గాప్రసాద్ గూడూరు ప్రచారాల్లో తలమునకలై వున్నారు. మాజీలైన తెలుగు దేశం ఎమ్మెల్యేలలో కొమ్మి లక్ష్మయ్య నాయుడు నెల్లూరు, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి గూడూరుల్లో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో వివేకానందరెడ్డి, రామ నారాయణరెడ్డి కాళ్లు అరిగేలా నెల్లూరులో ప్రచారం చేస్తుండగా, ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య నెల్లూరు, నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ గూడూరులలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు.



మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కావలిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రక్కన ఎమ్పీ కరణం బలరాం, పార్టీ అభ్యర్థి కేతిరెడ్డి రామకోటారెడ్డి, మంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి.

తెలుగుదేశం నుంచి సస్పెండ్

నెల్లూరు మునిసిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉంటూ తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేసిన పొట్టేటి చంద్ర (2వార్డు), పెళ్లూరు శ్రీనివాసులు (5వ వార్డు), కంటె రత్నయ్య (19వార్డు), పిచ్చి రెడ్డి ((31వార్డు), ఎద్దల సతీష్‌రెడ్డి (32 వార్డు), ఎం.శ్రీనివాసులు (38వార్డు)లను పార్టీ నుంచి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంభం విజయరామిరెడ్డి సస్పెండ్ చేశారు.

జిల్లా జైలులో గ్యాస్ సౌకర్యం

జిల్లా జైలులో కట్టెల పొయ్యిలతో వంటకాలు చేస్తున్నందు వల్ల పొగతో వంటశాలలకు దగ్గరగా వుండే వార్డులలోని ఖైదీల బాధ వర్ణనాతీతంగా వుండేది. జిల్లా జైలర్ అనంతరావు చేసిన కృషి మేరకు జిల్లా జైలులో వంటకానికి గ్యాస్ సౌకర్యం కల్పించారు. పోలీస్ వెల్ఫేర్ ఏజన్సీ ద్వారా భారత్ గ్యాస్ కంపెనీ, ఎల్‌పిజి గ్యాస్‌ను జైలుకు సరఫరా చేస్తుంది.

ఆదాల ప్రభాకరరెడ్డికి ఎన్ని అవస్థలో!

ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డికి ఎన్నికల రాజకీయాలు కొత్త; ప్రథమ ప్రయత్నంలోనే మునిసిపల్ ఎన్నికల రొచ్చులో కూరుకున్నారు. రమేష్‌రెడ్డికి టిక్కెట్ రావడానికి కారకుడాయనే. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్ని ఆటంకాలు కల్పించినా రమేష్‌రెడ్డిని తన భుజాలపై మోసి మరీ టిక్కెట్టిప్పించాడు. ఎన్నికల బరువూ తనపై వేసుకున్నాడు. కాని ఏమి లాభం - రమేష్‌రెడ్డి మంత్రిగారికి మనశ్శాంతి లేకుండా చేసేశాడు. కౌన్సిల్ టిక్కెట్ల పంపకం నుంచి ఎన్నికల ప్రచారం వరకు మంత్రి చెప్పిన మాట ఏదీ వినిపించుకోలేదు. తాను తొలిగా ఒక ఎన్నిక బాధ్యత స్వీకరించాను కాబట్టి దాన్ని ఎట్లా అయినా గెల్పించుకొని ముఖ్యమంత్రి దగ్గర సమర్థుడు అనే గుర్తింపు పొందాలనేది ప్రభాకరరెడ్డి ప్రయత్నం; కాని రమేష్‌రెడ్డి అందుకు ఎంత మాత్రం సహకరించక పోవడంతో రాజకీయాలలో ఇటువంటి వ్యక్తులూ వుంటారా అన్న ఆలోచనలో పడిపోయారు ప్రభాకరరెడ్డి. గత పక్షం రోజులుగా ఆయనపడిన అవస్థలు అన్నిన్ని కాదు. ముఖ్యమంత్రి దీన్ని బాగా అర్థం చేసుకున్నట్లున్నాడు; నెల్లూరు నుంచి వెళ్తూ వెళ్తూ - రమేష్‌రెడ్డి అంటే ఏమిటో ఇప్పుడైనా అర్థమైందా - అని ఛలోక్తి విసిరి వెళ్లాడట.

గూడూరులోనూ మంత్రికి సుఖం లేదు. శీలం కిరణ్‌కుమార్ పట్ల స్థానిక తెలుగు దేశం నేతల్లోని వ్యతిరేకతను సర్దటం ఆయన తరం కావడం లేదు. ఒక్క కావలి మాత్రం హాయిగా వుంది.

కాంగ్రెస్ నేతల్లో నీరసం

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌నేతలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు ఆనం వివేకానందరెడ్డి. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్ల

తరువ 7వ పేజీలో

మీ సేవకు మరొక అవకాశం - మీ ఆశీస్సులకు సవినయ విన్నపం!

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ 24 వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్నాను.

గత ఇరవయ్యేళ్లుగా వార్డు అభివృద్ధికి, వార్డులోని మీ వంటి గౌరవనీయుల సేవకు, శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం ఛైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి, మా కుటుంబం చేసిన కృషి వివరించి చెప్పనవసరం లేదు. మంచితనంతో, చిత్త శుద్ధితో, స్నేహపాత్రతతో, మీ అందరి ఆదరాభిమానాలు చూరగొనగలిగాము. వార్డులోని ప్రతి ఇంటి అవసరాలు తీర్చడం, ప్రతి ఒక్కరితో సన్నిహితంగా మెలగడం మా రాజకీయ కార్యకలాపంగా నిర్వర్తిస్తున్నాం.

ఇక ముందూ మీ సేవను కొనసాగించడానికి మరొక అవకాశం ఇవ్వమని సవినయంగా విన్నవిస్తున్నాం!

సగౌరవవందనాలతో...



కె.వి. రాఘవరెడ్డి





ఇదే నా ఎన్నికల గుర్తు

పోలింగ్ తేది: 9.3.2000



కోడూరు సునందనమ్మ



మునిసిపల్ ఛైర్మన్ అభ్యర్థి
డాక్టర్ పల్లంరెడ్డి యశోధర గారిని
మీ ఓటుతో ఆదరించమని అభ్యర్థిస్తున్నాం

Space Donated by 24 Ward Congress Committee



34వ వార్డు ఓటరు మహాశయులారా

మీ వాడిని, మీలో ఒకడిని
సమస్యల పరిష్కారానికి,
వార్డు అభివృద్ధికి
హస్తం గుర్తుపై ఓటు వేసి
ఆశీర్వదించండి. అవకాశం
ఇవ్వండి.



ఇదే మన ఎన్నికల గుర్తు

ఎన్నికల తేదీ 9.3.2000

మీ

పట్టా రామకృష్ణారెడ్డి

34వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి

Space Donated by 34 Ward Congress Workers

జనం వాక్కు ఫలిస్తే కల్పలత- వార్డుల లెక్క చూస్తే శశికళ!

భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్ తేడా లేకుండా ఎక్కడ ఎవరు తమ తమ నాయకుల మీద అలిగి వున్నారని పోలిడి వచ్చినా వారి ఇంటి ముందు వాలిపోయి గుర్రం గుర్తు జ్ఞాపకం చేస్తున్నారు. ద్రవ్యం ద్రవం వలె పారిస్తున్నారు. కల్పలత ప్రచారానికి వెళ్తుంటే కార్యకర్తలతో వీధులు పట్టడం లేదు. కార్యకర్తల నందరినీ తగు రీతిలో సంతృప్తి పరుస్తుండడమే నందుకు కారణం. తతిమా రెండు పార్టీలలో ఈ ఉత్సాహం లేదు; పట్టుదల అసలే లేదు. కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ విజయలక్ష్మి పూర్తిగా డీలా పడిపోయింది. ఆమె రంగం నుంచి దాదాపుగా నిష్క్రమించినట్లే లెక్క. కాంగ్రెస్‌కు కార్యకర్తల కరువు, డబ్బు కరువు, ప్రోత్సాహం కరువు, స్థానిక నాయకత్వం కరువు, యంత్రాంగం కరువు; కరువు లేనిదల్లా ఒంటరితనమే. ఛైర్మన్, కౌన్సిల్‌అభ్యర్థులందరూ దాదాపు ఏకాకులై పోయారు. పార్టీ పరంగా వ్యవస్థాగతమైన సహకారం ఏదీ వారికి అందడం లేదు.

తెలుగుదేశం అభ్యర్థిని పరిస్థితి అంగట్లో అన్నీ వున్నాయి, అల్లుడి నోట్లో శని వుందన్నట్లు వుంది. అందరు నేతలుండి దండగే. రెండు రోజుల క్రితం నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వచ్చి, కదలించే వరకు కౌన్సిల్ అభ్యర్థులందరూ నీరసపడి వుండినారు. ఆయన పాట్లాలు అందించడంతో పాపారుకొని తెచ్చుకున్నారు. ఇంకొక ప్రక్క వెన్నుపోట్లు పుష్కలం. కోడూరు శ్రీనివాసులురెడ్డి బహిరంగంగా మీరయ్య సతీమణికి ఆశీర్వాదం అందజేస్తున్నారు. ఆయన అనుచరులు తెలుగుదేశం వార్డు అభ్యర్థులుగా వున్న చోట్లల్లా ఛైర్మన్ ఓటు గుర్రంపై గుద్దండన్న సంకేతాలు వెళ్లిపోయాయి. ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అసలు అభ్యర్థిని పతి దేముడు కిరణ్‌కుమార్‌లోనే పట్టుదల కన్పించడం లేదు. టిక్కెట్ అడిగే సమయంలో తాను 15లక్షల రూపాయల వరకు వ్యయం చేస్తానని వాగ్దానం చేసాడట. కాని తమకు ఐదేసి వేలకు మించి ఇవ్వలేదని కౌన్సిల్ అభ్యర్థులు గోలపెడుతున్నారు. మీరయ్య మాత్రం సంచి విప్పి వెదజల్లు తుండడంతో కార్యకర్తలంతా ఆయన ఇంటి ముందు గుమికూడు తున్నారు. తెలుగుదేశం శిబిరం బోసిపోతున్నది.

గూడూరు సహజంగా తెలుగుదేశానికి బలమైన దుర్గం. గత పదిహేనేళ్ల నుంచి ఏ ఎన్నిక జరిగినా సైకిల్ గుర్తుపై ముద్ర గుద్దడానికి అలవాటు పడిపోయారు ఓటర్లు. అటువంటిది ఒకటేసారి వారిలో మార్పు వస్తుందని, గుర్రం గ్యాలప్‌లో దౌడు తీసే పరిస్థితి కల్పిస్తారని ఆశించడం తొందరపాటు అవుతుంది. కాని గూడూరు టౌన్‌లో తిరుగుతుంటే ఎవరి నోట విన్నా మీరయ్య సతీమణి పేరే విన్పడుతున్నది. రిక్షా త్రొక్కేవాడి నుంచి వ్యాపారస్తుల వరకు గుర్రం గుర్తును స్మరిస్తున్నారు. సన్నజనంలోనూ ఆ నామస్మరణ విన్పిస్తున్నది.

ఎటువంటి రాజకీయ నేపథ్యం, బలం, అండ లేకుండా మీరారెడ్డి వంటి యువకుడు ఇంత పెద్ద రాజకీయ సంచలనం సృష్టించడం చాలా గొప్ప విషయం. గూడూరు రాజకీయ పరిస్థితులే ఇందుకు దోహదం చేశాయి. గత రెండు టరమ్‌ల నుంచి గూడూరు మునిసిపాలిటీ అవినీతితో కుళ్లి పోతూ వస్తున్నది. పన్నులు దండడం; పనులు చేసినట్లు రికార్డులు సృష్టించి స్వాహా చేయడం తప్ప టౌన్‌లో పౌర సౌకర్యాల మెరుగుదలకు గెల్చిన ఏ ఛైర్మనూ కృషి చేయలేదు. వారి స్వంతానికి భూరిభవనాలు మాత్రం సమకూరాయి. ఇంకొక ప్రక్క కాంగ్రెస్ క్రమక్రమంగా తన ఉనికిని కోల్పోతున్నది. టౌన్‌లో కాంగ్రెస్ అంటే ఎల్లసిరి గోపాలరెడ్డి ఒక్కడే. ఆయనకు పది మందిని తనతో కలుపుక పోయే చొరవ లేదు. ప్రజలతో సాన్నిహిత్యం లేదు. మరి కాంగ్రెస్ వారి గోపాలరెడ్డితో కలిసి పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఇప్పటి మునిసిపల్ ఛైర్మన్ అభ్యర్థిత్వ ఎంపికలో కాని, వార్డు కౌన్సిలర్ల

గూడూరు
(మొదటి పేజీ కొరవ)

ఎంపికలో కాని ఆయన స్థానికులతో సంప్రదింపులు జరపలేదు. గూడూరు నియోజకవర్గంలో వున్న కాంగ్రెస్ వారులందరినీ ముందుగా సమావేశపరచి, తలా కొంచెం బాధ్యత పంచి వుంటే ఇప్పుడు కాంగ్రెస్ ఇంత అనాధ వలె మిగిలేది కాదు. కాంగ్రెస్ పట్ల జనంలో ఏర్పడిన వైముఖ్యం మీరయ్య పట్ల ఆదరణగా మారింది.

1989 ఎన్నికల్లో నెల్లూరులో జెకె. రెడ్డి సంఘటన వలె కాంగ్రెస్ వారులందరూ మీరయ్య సతీమణిని అధికార అభ్యర్థిగా గుర్తిస్తే - ఆమె విజయం సాధ్యం—ఆ పరిస్థితులలో కాంగ్రెస్ అభ్యర్థిని డిపాజిట్ సైతం కోల్పోయే దయనీయ స్థితికి చేరుకోవాలి. కాంగ్రెస్ ఓట్లలో కొంత వరకు మాత్రమే చీలిక అయితే - మీరయ్య శ్రమ వృధా అవుతుంది; తెలుగుదేశం లాభపడుతుంది.

మీరయ్య ఆశ - కాంగ్రెస్ నుంచే కాక తెలుగుదేశం నుంచి సైతం తనకు ఓట్లు వస్తాయి అన్నది! స్థానిక తెలుగుదేశం నేతలపై జనం ఎంత విసిగి పోయినా అంత మార్పు వుంటుందా?

కులపరంగా రెడ్లు, ముస్లింలు ఏకాభిప్రాయంతో తనను సమర్థిస్తున్నారని మీరయ్య చెప్తున్నారు. అదే నిజమైతే మీరయ్య సతీమణి గెలుపుకు ఢోకా లేదు. రెడ్లలో ఆ మార్పు నిజం. వారు చాలా కాలం నుంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.

వార్డుల ప్రకారం చూస్తే మాత్రం తెలుగుదేశం మెరుగ్గా కన్పడుతున్నది. మొత్తం 28వార్డులలో 18వరకు తెలుగుదేశం లేదా దాని మిత్రపక్షమైన బిజెపి గెల్చుకునే సూచనలున్నాయి. అంటే 65శాతం అన్న మాట. ఇంత మంది కౌన్సిలర్లు గెల్చినప్పుడు, ముక్కోణపు పోటీలో తెలుగుదేశం ఛైర్మన్ అభ్యర్థిని గెలుపు సునాయాసం కావాలి. కాంగ్రెస్‌కు ఐదు వార్డులు మించి కన్పడడం లేదు. మీరయ్యకు అన్ని కూడా రావడం లేదు. నాలుగైదు వార్డులలో కూడా గెలవడం కష్టమన్పించే మీరయ్య సతీమణి, 18వార్డుల ఆధిక్యతలో వున్న తెలుగుదేశంతో పోటీ పడడం సాధ్యమా?

ఒక కోణం నుంచి చూస్తే మీరయ్య గెలుపుకు ఆటంకం లేదని, మరో కోణం నుంచి చూస్తే పేరు మార్మోగడం కేవలం డాంబికమని అన్పిస్తున్నది. మొత్తం మీద రెండు పార్టీలను బెజారెత్తించడంలో మాత్రం మీరయ్య సఫలీకృతుడైనారు. చిన్న పొట్టేలు ఢీ కొనగానే రెండు కొండలు కదలబారి పోవడం విశేషమే కదా!

వార్డుల వారీగా చూస్తే - తెలుగుదేశానికి 14 కన్పిస్తున్నాయి. అవి ఇవీ - మగ్గం బాబు (3); షేక్ కరీముల్లా (4); తూపిలి ప్రకాశం (9); ఓడూరు నాజరుద్దీన్ (11); గూడూరు నారాయణమ్మ (12); గిరి సురేంద్రనాథ్ (15); పల్లి మల్లికార్జున రావు (18); శనగల వెంకట రావు (19); మొగిలి ఇందిరమ్మ (20); జక్కంరెడ్డి కృష్ణవేణి (23); పులిమి శీనయ్య (25); పాశం సంధ్యా రాణి (26); నిమ్మ కాయల నరసింహులు (27); వీరుబోయిన వెంకటేశ్వర్లు (28).

బిజెపికి 4. - బిల్లు చెంచురామయ్య (2); తూపిలి లక్ష్మి (13); వాయుగండ్ల శ్రీనివాసరావు (16); బెజవాడ మురళీకృష్ణ (24).

కాంగ్రెస్ 4. - అరవ కామాక్షి (5); ఎల్లసిరి గోపాలరెడ్డి (6); చొక్కాల రమణయ్య (10); సనొట్టి వెంకటసుబ్బమ్మ (14).

ఐదుగురు స్వతంత్రులు - నేరెళ్ల వెంకటరత్నం (1); కోడూరు మీరారెడ్డి (7); పెనుబోలు శ్రీనివాసులు (8); చింతపంటి అన్నపూర్ణమ్మ (17); నాశిన సునీత (21).

సిపిఎంకి సైతం ఒక వార్డు - వెంపులూరు ఆదెమ్మ (20) - వచ్చే అవకాశం వుంది.

తూర్పుటౌన్
2వ పేజీ కొరవ

విజయలక్ష్మి (22); కె. భువనేశ్వరి (28); గాదం సరోజనమ్మ (29); జి. శ్రీనివాసాచారి (37); ధర్మవరపు సుబ్బారావు (38); ఎస్. హైదర్‌అలి (43).

బిజెపి: సాదా ప్రసాదిని (3); మానుకొండ విజయలక్ష్మి (7); దువ్వూరు అరుణ (4).

సిపిఎం: ఎస్‌కె. ఖాజారహంతుల్లా (2) పిట్ల చెంచులక్ష్మి (9); ఉప్పుం బసవయ్య (15); పి. చంద్రశేఖరరెడ్డి (40).

కావలి
మొదటి పేజీ కొరవ

ఆయన తరం కావడం లేదు.

పిటన్పిటితో గ్రంధి ఏకాకిగా ఇల్లిల్లు తిరిగి ప్రచారం చేసుకోవలసి వచ్చింది. ఓటర్లు ఆయన్ను మన వలె అయ్యో పాపం అంటే తప్ప గొట్టెక్కే సూచనలు కన్పించడం లేదు.

తెలుగుదేశం రామకోటారెడ్డి పని పండగా వుంది. ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, గొట్టిపాటి కొండపనాయుడు వంటి అతిరథులంతా ఆయన సైన్యాన్ని ముందుండి నడిపించడం విశేషం. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మహారథిగా వ్యవహరిస్తున్నారు. డబ్బుకు జంకడం లేదు. ప్రతి వార్డుకూ నాలుగేసి రకాల కరపత్రాలు పంచిపెట్టారు. వాటినిండా యానాదిశెట్టి చేసిన తప్పుల పట్టికలే! దేశం, బిజెపి నేతలు తలా ఐదు వార్డుల లెక్కన పంచుకొని, తమ బలగాన్నంతటినీ మోహరించి వున్నారు. తెలుగుదేశం నేతల విమర్శలన్నీ యానాదిశెట్టిపై కేంద్రకరింపబడడం విశేషం. తనకు యానాదిశెట్టి వలె రెండు మూడు ఇళ్లులేవని, ఒకే ఇంట్లో వుంటూ, అందరికీ అందుబాటులో వుంటానని వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నాడు రామకోటారెడ్డి - అంటే వీరు తమ ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీని కాకుండా, వ్యక్తిగా యానాదిశెట్టిని భావిస్తున్నారన్నమాట. దాని అర్థం - ఆయనకు కావలి రాజకీయాలలో అంత పట్టు వుందని; అంతగా ఎదిగి నిప్పులం కావడం యానాదిశెట్టి దురదృష్టం.

అట్లని ఆయన ఆశలు వదలుకోలేదు; ఎవ్వరి నుంచి సహకారం లేక పోయినా స్వంత ఇనప్పెట్టెలో నుంచి డబ్బు తెచ్చి కుమ్మరిస్తున్నారు. ఒక్కొక్క కౌన్సిలర్ అభ్యర్థికి ఇప్పటికే సరాసరిన 30 వేల రూపాయలు ఇచ్చాడట; చివరి రెండు రోజులు మరొక పాతిక వేలైనా పందారం జరగవచ్చు. అయితే దేశం అభ్యర్థులకు ఇంతకు రెట్టింపు ధనం అందుతున్నది. వీరికి బలం వుండే వార్డుల్లో వారు, వారికి బలం వుండే చోట వీరు ఓటర్లను పారాలో ముంచెత్తుతున్నారు. గ్రంధికి మెజారిటీ వస్తుందని సందేహం కల్గితేచాలు నాయుడు రామ్‌ప్రసాద్ జీపుల్లో చీప్ లిక్కర్ పెట్టెలు దిగిపోతున్నాయి. తెలుగుదేశం నేతలు ఒక పథకం ప్రకారం గ్రంధి యనాదిశెట్టిని చక్రబంధంలో ఇరికించారు. ఆ సాలె గూటిలో నుంచి బయట పడడం అసాధ్యమన్పిస్తున్నది.

***

వార్డుల వారీగా చూసినా తెలుగుదేశం ఆధిక్యత కన్పిస్తున్నది. వారికి దాదాపు పన్నెండు వార్డుల్లో, బిజెపికి నాలుగింటిలో, కాంగ్రెస్‌కు పదివార్డుల్లో గెలుపు సూచనలు కన్పిస్తున్నాయి; ఫలితం తేల్చడం కష్టంగా వున్నవి రెండే వార్డులు. ఆ వివరం ఇదీ-

తెలుగుదేశం: 1, 2, 3, 5, 10, 13, 18, 19, 21, 24, 26, 27. బిజెపి: 4, 11, 17, 28. కాంగ్రెస్: 6, 7, 8, 9, 12, 14, 16, 20, 22, 23. ఏటూ తేల్చి చెప్పలేనివి: 15, 25.

4వార్డు కాంగ్రెస్‌కు ధాన్యు వుండేది; కాని ఇప్పుడు మెల్లమెల్లగా బిజెపికి అనుకూలమైతున్నది. నేతలు డబ్బు పరుస్తున్నారిక్కడ. 9వార్డు కాంగ్రెస్‌కు ఖాయం; కాని దేశం నేతలు ఇక్కడా డబ్బు, సారా క్రుమ్మరిస్తున్నారు. 19లో దేశం బాగా వుంది. అయితే గ్రంధి ఇంకొంచెం కష్టపడితే ఇది కాంగ్రెస్‌కు రావచ్చు. కాంగ్రెస్ గ్యారంటీ అనుకున్న 22, 23 వార్డుల్లో దేశం సారా ప్రవాహం ప్రారంభమైంది; అయినా ఫలితంలో మార్పు వుండక పోవచ్చు. 26వార్డు దేశం కోటాలో పేశాం, కాని ఇక్కడ చివరి నిమిషంలోనైనా కలికి యానాది రెడ్డి కష్టపడితే తారుమారు అవుతుంది. ఆయన అంత శ్రమ తీసుకొంటాడా అన్నది సందేహం.

నెల్లూరుముచ్చట్లు
6వ పేజీ కొరవ

పల్లి అరుణమ్మ, బిసి విభాగం పెద్ద బూదాటి రాధయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు డాక్టర్ సి. బాలచెన్నయ్య వంటి వారంతా తమను పట్టించుకునేవారు లేక నిరాశలోపడి పోయివున్నారు. పిలిస్తే జీపులెక్కి తిరగడానికి వీరు సిద్ధం; కాని పిల్చేవారు లేరు. కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఎన్నికల రాజకీయాలలో చేయగల్గిన మేలు ఏదీ వుండదు; కాని ఆ పదవులకు గుర్తింపు ఇవ్వడం కాంగ్రెస్ నేతల బాధ్యత. వివేకానందరెడ్డి ఎందువల్లనో ఇటువంటి చిన్న చిన్న విషయాలలో పెద్ద పెద్ద పొరపాట్లు చేస్తున్నాడు.

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా రూ.100లు

విదేశాలకు రూ.650లు

విడిప్రతి రూ. 2లు

జిల్లావినియోగదారులఫోరంకోర్టు,నెల్లూరు

C.D. No. 546/98

(1) N. మీనాక్షిదేవి మరియు మరొకరు

Vs.

(1) నర్సేపల్లి నాగార్జున రావు మరియు మరి ఇద్దరు.

నోటీసు

TO: R1 - నర్సేపల్లి నాగార్జునరావు, s/o కాంతారావు, R2 - నర్సేపల్లి ఇందిర w/o నాగార్జునరావు, B32 - కార్తికేయన్ సాలై, పెరియార్ నగర్, చెన్నై-82, R3 - P. రవీంద్రబాబు, s/o హనుమయ్య పోలీసు క్వార్టర్స్, జిల్లా జైలు వెనుక, నెల్లూరు - 3

పై కేసులో మీకు నోటీసు నిమిత్తము వాయిదా 17.3.2000 తేదికి వున్నది. కావున మీరు ఆ దినము ఉదయం 10.30 గంటలకుపై ఫోరం నందు స్వయంగా కాని లేదా ప్లీడరు ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపు కొనవలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించ బడును.

పెనుబాక గంగాధరరెడ్డి

పిటీషనర్ల అడ్వకేటు, నెల్లూరు

Padmavathi Ads. Ph. 339500

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నెల్లూరు

E.P. No. 36/94 — O.S. No. 242/92

ఇండియన్ బ్యాంకు, ట్రంకురోడ్డు, నెల్లూరు — డి.హెచ్.ఆర్. / వాది

Vs.

ఈదూరు రామమోహన్‌రెడ్డి మరియు ఒకరు — జె.డి.ఆర్స్ / ప్రతివాదులు

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా పై నంబరు ఇ.పి.లో పై కోర్టు వారి ముందు 29.3.2000 తేది ఉదయం 10.30 గంటలకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను వేలం వేయుదురు. ఆసక్తిగల పాటదారులు పై తేదిన పై కోర్టువారి ముందు పై సమయమందు హాజరై కొనుగోలు చేయవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేషన్, ముత్తుకూరు మండలం, బ్రహ్మదేవి గ్రామంలోని ఈ క్రింది హద్దులలోని సర్వే నంబర్లలో కనపరచినవి.

సర్వే నం.	పట్టా నం.	మొత్తం విస్తీర్ణం ఎ. సెం.	అనుభవంలోని విస్తీర్ణం ఎ. సెం.	డి.హెచ్.ఆర్. విలువ రూ.	అమినా విలువ రూ.
679	149	5-55	5-55 పూర్తి విస్తీర్ణం		
558	149	9-08	1-25		
			6-80మొత్తం భూమి	14,000/-	16,000/-

పై ఎ. 1-25 సెం. భూమికి హద్దులు

తూర్పు : సర్వే నంబరు 679 భూమి, దక్షిణం : వేమూరి హనుమేశర్మ భూమిలోని సర్వే నంబరు 558, పడమర : పట్టపు రమణయ్య భూమి, ఉత్తరం : తిక్కవరపు యానాది రెడ్డి మెట్ట భూమి.

కొండూరు శేషారెడ్డి, బి.కాం., బి.ఎల్., డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేటు, నెల్లూరు

Padmavathi Ads. Ph. 339500

అనూరాధ గెలుపు

4వ పేజీ కొరవ

తెలుస్తున్నారాయన.

నెల్లూరు కార్పొరేషన్‌లో కౌన్సిలర్లు కాంట్రాక్టర్లుగా వారి కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారని చెడ్డ పేరుంది. మీరు కాని, మీ బంధువులుగాని కాంట్రాక్ట్ పనులు చేయకూడదు. ఆ పనులకు సిఫార్సులు కూడా చేయకూడదని సూచించారాయన. ఈ ప్రమాణాన్ని అందరూ ప్రజల సమక్షంలో దేవుని సాక్షిగా చేస్తున్నందున నీతి తప్పితే జన్మ జన్మలకు భగవంతుడు కూడా క్షమించడని భయపెట్టారు.

4 తేది విఆర్ కాలేజీలో జరిగిన ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభ విలక్షణంగా జరిగింది. ఈసారి ముఖ్యమంత్రి ఉపన్యాసం నవ్వుకుండా ప్రజలను ఆకర్షించే రీతిలో సభను ముఖ్యమంత్రి నిర్వహించారు. ముఖ్యమంత్రి రాకకు 10 నిమిషాల ముందు కూడా ప్రాంగణమంతా ఖాళీగావుండింది. ముఖ్యమంత్రి ఉపన్యాసం మొదలెట్టగానే గ్రౌండ్ నిండిపోయింది. ముఖ్యమంత్రి తన ఉపన్యాసంలో తాను నెల్లూరులోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై చేయించిన సర్వే తాలూకు వివరాలను వెల్లడించారు. ఎమ్మార్వో ఆఫీసు అవినీతి మయమయ్యిందని 28శాతం, మునిసిపాలిటి అధ్వాన్నమని 23 శాతం, రేషన్‌షాపులు తీరు బాగోలేదని 19 శాతం, పోలీస్ స్టేషన్లలో, విద్యుత్ కార్యాలయాల్లో అరాచకం ప్రబలిపోయినదని 10 శాతం మంది ప్రజలు చెప్పారు. నెల్లూరు మునిసిపాలిటీలో 14శాతం మంది ప్రజలు మంచినీళ్ల కొరతతో బాధపడుతున్నారు. 14 శాతం మంది పరిశుభ్రమైన పరిసరాలు కావాలంటున్నారు. 13శాతం మంది డ్రైనేజీలు, 9శాతం మంది వీధి దీపాలు, 9శాతం మంది రోడ్లు అధ్వాన్నమని చెప్పారు. ప్రతి ఆరు నెలలకోసారి ప్రజా సమస్యల మీద సర్వే చేయిస్తాను. పనిచేయని ఉద్యోగులను మెరుగుపరిచే మంత్రులు, కార్యదర్శులు... కలెక్టర్లు ఈ సర్వే ప్రకారమే ఇక నుండి పని చేయాలి. ప్రజలకు మంచి పాలన అందివ్వాలనే ఈ ప్రయత్నాలన్నీ అన్నారు.

నెల్లూరు మునిసిపాలిటీలో జన్మభూమి పథకం క్రింద 10కోట్లతో 650 పనులు చేసినట్లు చెప్పారు. రెండు కోట్లు పిల్లల పార్కుకు, 50లక్షలతో క్యాన్సర్ ఆస్పత్రి, 80లక్షలతో ఏసి స్టేడియంలో ఇండోర్ స్టేడియం రూపొందుతున్నాయి. టౌన్‌లోని కాలువల్లో పూడిక తీయించను 25లక్షలు, 439 రోడ్ల పనులకు 11.40కోట్లు, డ్రైనేజీల నిర్మాణానికి 1.19కోట్లు, ఇతర పనులకు 3.30కోట్లు కేటాయించినట్లు ముఖ్యమంత్రి లెక్కలు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఎప్పుడైనా ఇంత అభివృద్ధి జరిగిందా? ఈ విషయాలన్నీ ఆలోచించుకొని ఓటు వేయమని ప్రజలను కోరారాయన. సభలో ఆదాల ప్రభాకరరెడ్డి, కంభం విజయరామిరెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, ఆనం సంజీవరెడ్డి, కెవి సుబ్బారెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, బీదా రవిచంద్ర, సోమంతు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రచారం

కాంగ్రెస్ పార్టీలోని మైనార్టీ సెల్ మునిసిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని 2వార్డులో ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జకీర్‌హుస్సేన్ నగర్ మసీదు సెంటర్‌లో ఏర్పాటైన సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.ఎ.ఎం. హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పేదలకు తెల్లకార్డుపై ఇచ్చే బియ్యం 3.50పైసల నుండి 5.85 పైసలు, చక్కెర 12 నుండి 13 రూపాయలు, గోధుమలు 7.50 నుండి 9 రూపాయలకు పెంచారు. ఎరువుల ధరలు 15శాతం మేర పెంచారు. డీసెల్, వంటగ్యాస్ ధరలు పెరగబోతున్నాయి. మునిసిపల్ ఎన్నికల తర్వాత చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలకు పెంచబోతున్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల బ్రతుకులు దుర్భరం చేస్తున్న తెలుగుదేశం పార్టీ మద్దతుతో కేంద్రంలో వున్న బిజెపి అభ్యర్థులను మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు.

చైనాకు డాక్టర్ జగదీష్

నెల్లూరుకు చెందిన గాలిమరల విద్యుత్ నిపుణుడు డాక్టర్ ఎ.జగదీష్‌కు ఈనెల 9తేది నుండి 11తేది వరకు చైనా రాజధాని బీజింగ్‌లో జరిగే అంతర్జాతీయ గాలిమరల విద్యుత్ వర్క్‌షాపుకు రమ్మని పిలుపు అందింది. డాక్టర్ జగదీష్ ఇది వరకే అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, కెనడా, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్, గ్రీస్, పోలెండ్ దేశాల్లో జరిగిన అంతర్జాతీయ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సదస్సుల్లో పాల్గొన్నారు. నాలుగు అంతర్జాతీయ సదస్సులకు చైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నేచర్ వైజ్ఞానిక పత్రికలో డాక్టర్ జగదీష్ పరిశోధన వ్యాసం ప్రచురితతం కావడం గౌరవనీయమైన.

సైన్సు టాలెంట్ పరీక్షలో ప్రథముడు

హైదరాబాద్‌కు చెందిన విశ్వభారతి ఫౌండేషన్ జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్సు టాలెంట్ పరీక్షలో నెల్లూరు దర్గామిట్ట సెయింట్‌జోసఫ్స్ హైస్కూల్‌లో ఐదవ తరగతి చదివే ఎ. సుష్మంత్ జాకబ్ ప్రథమునిగా ఎంపికయ్యాడు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును బహూకరిస్తారు. సుష్మంత్ జాకబ్ విఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరర్ డాక్టర్ ఎ. సురేంద్ర, బొల్లినేని హాస్పిటల్ డాక్టర్ ఎ. ఉషారాణిల ప్రథమ కుమారుడు.

మాడరన్ స్కూల్ వార్షికోత్సవం

నెల్లూరు, సరస్వతి నగర్‌లోని మాడరన్ స్కూల్ వార్షికోత్సవం 5తేదీ టౌన్‌హాల్‌లో వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వెలికాం చేనేజర్ గోపి మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను మెరుగు పర్చడంలో మాడరన్ స్కూల్ యాజమాన్యం విశేషమైన కృషి చేస్తుందన్నారు. ఇన్‌కంటాక్స్ అధికారి ఆర్వీ నాగరాజు, తుంగా శివప్రభాత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్ సి.వి.ఎస్. శర్మ అభివృద్ధి నివేదిక చదవగా, వివిధ పోటీల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన విద్యార్థిని, విద్యార్థులకు కరస్పాండెంట్ వాకాటి విజయకుమార్‌రెడ్డి బహుమతులు అందించారు.

సంగీత గేయధార

సింహపురి సంగీత సభ డాక్టర్ వి.జి సాంబశివ్యయ్య యామేంద్ర సంగీత గేయధార కార్యక్రమాన్ని 12తేది టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసింది. యామేంద్ర చేసే 200 గేయధార ఇది. దీనిలో ప్రత్యేకులుగా సినీ రచయిత వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్, సినీ సంగీత దర్శకులు రాజ్, మాదిరెడ్డి సురేష్, గాయకురాలు పి. సుశీల, రావికొండలరావు, జొన్నమద్ది హనుమచ్ఛాస్త్రి, డాక్టర్ కె. మోహర్ మణి, పి.వి. నరసింహం పాల్గొంటారు. ముందు జరిగే సభలో జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి, శతావధాని మేడసాని మోహన్ తదితరులు పాల్గొంటారు.

పసుపుచొక్కా తొడిగిన రాజు

బాలాయపల్లి మండలం పిగిలాం గ్రామ సర్పంచ్ కె. వెంగల్‌రాజు 4తేదీ నెల్లూరులో ముఖ్యమంత్రి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు.

నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

అసమ్మతి వీర కిశోరాలు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి శ్రీధరరెడ్డిలతో వివేకానందరెడ్డి రెండు వారాల క్రితం ఒక రహస్య సమావేశం జరిపి, వారిద్దరికీ కోరిన సీట్లు ఇస్తానని వాగ్దానం చేశాడట. అసమ్మతి కూటమిలో ఐదుగురు సభ్యులు వుంటే అందులో ఇద్దరిని విడదీసి ఒప్పందం కుదుర్చుకోవడం తెలివైన రాజకీయం. పాపం దాన్ని నమ్మి వారిద్దరూ బోల్తాపడి పోయారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అఖండ మేధావి కాబట్టి ప్రమాదం పసిగట్టి ముందుగానే తెలుగుదేశంలోకి దూకేశాడు. చివరి వరకు వెర్రి నమ్మకంతో చకోరపక్షి వలె ఎదురు చూసిన కోటంరెడ్డి శ్రీధరరెడ్డి ఆశాభంగంతో హతాశుడైపోయాడు.

చెప్పూరు దేవకుమార్‌రెడ్డి ఐదు వార్డుల టిగాడు అన్ని సిఫార్సు చీటీలు చెత్తబుట్టలోకి వెళ్ళిపోయాయి. రాజ్యలక్ష్మమ్మ గారికి అదే అనుభవం. ఒక్క సిపిశేషారెడ్డి మాత్రమే తను అనుకున్నది సాధించాడు.

తెలుగుదేశంలో రమేష్‌రెడ్డి అరడజను మంది గ్రూపు నాయకులను బుజ్జగించి, బ్రతిమలాడి, సంతృప్తి పరచి సర్దుబాటు చేసుకొంటే - వివేకానందరెడ్డి మాత్రం ఒక్కరినీ సంతోషపెట్టలేక పోయారు. ఆత్మవిమర్శ చేసుకోవలసిన విషయమిది!

సినిమా

9వ పేజీ కొరవ

బాటలో నడిచింది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన విక్రమన్ ఏదైనా చెప్పమని కోరగా, నేను తమిళంలో దర్శకత్వం వహించిన చిత్రాలన్నీ తెలుగులో విజయవంతమయ్యాయి. స్వంతంగా నేనే ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాలన్న కోరిక చాలా రోజులుగా వుందన్నారు. 'వానత్తైపోల' చిత్రాన్ని నాగార్జున హీరోగా విక్రమన్ దర్శకత్వంలో తెలుగులో తీస్తారన్న వార్తలు వినవస్తున్నాయి. మొత్తానికి విక్రమన్ కోరిక తీరిపోనుంది.

సిమ్రాన్

9వ పేజీ కొరవ

స్వీయదర్శకత్వంలో తొలిసారి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో తీసిన కామాగ్ని చిత్రం షూటింగ్ పూర్తయ్యింది. ఈ సందర్భంగా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ సినిమా సెక్స్ ప్రధానాంశంగా తీశారంటున్నారు. కాని ఈ విమర్శ నిజం కాదు. ఈ చిత్రం చక్కని సందేశంతో అన్ని తరగతుల వారిని ఆకట్టుకొంటుంది. ప్రత్యేకంగా వుండను ఈ చిత్రాన్ని అల్ట్రా సౌండ్ సిస్టమ్‌లో మిక్సింగ్ చేసినట్లు చెప్పారు. సుస్మితా రామ్, కమలేష్ ప్రధాన పాత్రధారులైన ఈ చిత్రం తెలుగు వర్షన్‌గా పాటలు భువనచంద్ర రాయగా, సంగీతం రామ్ సమకూర్చారు.



నెల్లూరు మునిసిపల్ 32 వార్డులో ప్రచారం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి ఎద్దల సతీష్‌రెడ్డి.

ధనం, మద్యం

4వ పేజీ కొరవ

కప్పుడు ప్రచారం జోరు చేయమని పురమాయిస్తున్నాడు. అప్పో సప్పో చేసి, మీ వాటేదో మీరు చావండంటూ సతాయిస్తున్నాడు. ఏ వార్డుకు ఆ వార్డు ఎన్నికల ప్రచార భారం కౌన్సిలర్లే భరించడం వల్ల చైర్మన్ అభ్యర్థి యశోధరకు ఆర్థిక భారం తప్పింది. తెలుగు దేశం అభ్యర్థి అనూరాధ సంగతి తెలిసిందే. నామినేషన్ పత్రాల మీద సంతకం పెట్టడం, భర్త రమేష్‌రెడ్డి చెప్పినప్పుడు ప్రజలకు నమస్కారం పెట్టడం మినహా, రెండో సంగతే తెలియదు.

రమేష్‌రెడ్డి కూడా తెలుగుదేశం కౌన్సిలర్లకు కాణీ విదల్చడం లేదు. ఆయన తమను డబ్బులు అడగకపోతే చాలని, తెలుగుదేశం కౌన్సిలర్ అభ్యర్థులు తప్పించుకు తిరిగే పరిస్థితి. పార్టీ నుండి రమేష్‌రెడ్డి పెద్ద మొత్తంలోనే నిధులు అందాయని తెలిసిన తెలుగుదేశం కౌన్సిలర్ అభ్యర్థులు తమకూ వాటా ఇస్తే ఆయన సొమ్మేం పోయిందని గొణుక్కుంటున్నారు. మొత్తం మీద ప్రతి పనీ డబ్బుతో ముడిపడిన ఇంతటి దరిద్రపు ఎన్నికలు గతంలో ఎప్పుడూ జరగలేదు. ఈ పరిస్థితి చూస్తుంటే రాబోయే కాలంలో ఇక లక్షలాధికారులకే కౌన్సిలర్ ఎన్నికలు పరిమితం అయ్యేట్టున్నాయి.

రైతులను

4వ పేజీ కొరవ

చెప్పిన ఆర్థిక సహాయం గాని, సబ్సిడి కాని ప్రభుత్వం అందిస్తుందన్నారు. దెబ్బతిన్న వరిని ఎఫ్‌సిఐ కొనుగోలు చేసేందుకు ప్రస్తుతమున్న పరిమితులను సడలించమని ప్రభుత్వాన్ని కోరాం. రైసు మిల్లర్లు ఈ ధాన్యాన్ని ఆడించడానికి ముందుకొచ్చారు. 1997లో ఇదే విధమైన పరిస్థితుల్లో ప్రభుత్వం నియమ నిబంధనలు సడలించిందన్నారు. కరవు పరిస్థితులను పురస్కరించుకొని 254 గ్రామాల్లో 276 పనులను కోటి 86లక్షలు వెచ్చించి చేసినట్లు కలెక్టర్ చెప్పారు. అకాల వర్షం, కరవు రైతు వెన్ను విరిచినా రెండవ పంటకు ఇప్పుడున్న పరిస్థితుల్లో నీళ్లివ్వలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమశిలలో 12.86 టిఎంసిల నీళ్లు ప్రస్తుతం నిల్వ వున్నాయి. నెల్లూరు, కావలి త్రాగునీటికి 3 టిఎంసిల నీళ్లు కావాలి. 3 టిఎంసిల నీళ్లు సీపేజ్ క్రింద పోతాయి. నారుమళ్లకు మరో 2 టిఎంసిలకు నీళ్లు కావాలని, డెడ్‌స్టోరేజ్ 7.5 టిఎంసిలని లెక్కలు చెప్పారామె. 30టిఎంసిల నీళ్లకన్నా ఎక్కువ వుంటేనే కండలేరుకు నీటిని తరలించగలమని, సోమశిల నీటిని ఏ విధంగాను మద్రాసుకు పంపలేమని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారామె.

జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కసుమూరు వద్ద 10 అతిథి గృహాల నిర్మాణానికి 35లక్షలు, నేలపట్టును దృష్టిలో పెట్టుకొని దొరవారి సత్రం వద్ద హోటల్ మరియు టూరిజం కాంప్లెక్స్ కట్టించుకు 45లక్షలు, తడ వద్ద హోటల్ టూరిజం కాంప్లెక్స్ కట్టేందుకు 45లక్షలు విడుదల చేసిందన్నారు. వెంకటగిరిలోని విశ్వోదయ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి 40లక్షలు ఖర్చు పెడుతున్నామని, ఈ డబ్బును విశ్వోదయకు సంబంధించిన భూములు అమ్మగా వచ్చాయన్నారు. మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రతి పోలింగ్ బూత్ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

100 కోట్లు

4వ పేజీ కొరవ

ఆశీస్సుల వల్లే కలిగింది. అందుకే నా శేష జీవితాన్ని వెంకటగిరి ప్రగతికి అంకితం చేస్తానని ప్రకటించారాయన. ఈ సభలో నియోజక వర్గ పరిధిలోని 39 మంది ఎమ్పీటిసి సభ్యులను, ఒక జడ్పీటిసి సభ్యుడ్ని రాజ్యలక్ష్మమ్మ దుశ్శాలువాలతో సత్కరించారు. వెలికం శంకర్‌రెడ్డి, పెల్లి పుల్లారెడ్డి జనార్ధనరెడ్డి దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. సభలో మాజీ ఎమ్పీ నెలవల సుబ్రహ్మణ్యం, మండలాధ్యక్షుడు కడప బ్రహ్మయ్య కూడా పాల్గొన్నారు.

నరుకూరులో ఆక్రమణల జోరు

అడిగేవారు లేకపోవడంతో నరుకూరు సెంటర్‌లో ఆక్రమణల జోరు ఎక్కువయ్యింది. వ్యాపారస్తులు ట్రాక్టర్ మరమ్మత్తులు చేసేవారు, రోడ్డును ఆక్రమించి పారేశారు. కొందరు మిద్దెమెట్లు రోడ్డుకు కలిపి తమ ధైర్యాన్ని నిరూపించుకొంటున్నారు. గోల్డ్ స్పాట్ కంపెనీ యాజమాన్యం లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తూంది. కాని అటు ఆర్‌అండ్‌బి అధికారులకుగాని ఇటు నెల్లూరురూరల్ పోలీసులకు ఈ విషయాలను పరిశీలించే తీరిక లేకుండా పోయింది.

తన సమాధి తానే కట్టుకున్న రజనీ!

సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ రజనీకాంత్ స్టయిలే వేరు. డబ్బున్న వాళ్లందరూ బ్రతికుండగా అందమైన భవంతులు నిర్మించుకుంటుంటే రజనీకాంత్ మాత్రం లక్షలు ఖర్చు పెట్టి తన సమాధిని నిర్మించుకుంటున్నారు. తాను ఏ పని చేసినా రజనీ మాత్రమే ఇలా చేయగలరని నిరూపించుకొనే వ్యక్తి తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆయన అభిమానులందరూ ఇప్పుడు ఆశ్చర్యపోతున్న విషయమేమిటంటే, రజనీకాంత్ పవిత్ర పుణ్యక్షేత్రం హృషీకేష్‌లో తన సమాధిని తాను కట్టించుకొంటున్నారు. ఈ సమాధి చాలా అద్భుతంగా తయారవుతుంది. హృషీకేష్ వచ్చే ప్రతి యాత్రికుడు దీన్ని సందర్శించే విధంగా చుట్టూ ఒక అందమైన తోటను కూడా రజనీ పెంచుతూ, తనకిష్టమైన పూల మొక్కలు నాటిస్తున్నారు. స్వంతంగా సమాధిని కట్టుకోవాలనే దిగా. మానసిక ధైర్యం పదికోట్ల మందిలో ఒక్కరికైనా వుంటుందా? అందుకే రజనీకాంత్ ఎక్కడ వున్నా ఆయనను ప్రత్యేక వ్యక్తంటారు.

హైదరాబాద్ సినిమా వార్తలు

స్థితిగతులు మార్చేసిన పాత్ర

సినిమాల్లో నటించాలని చాలా మంది కోరుకొంటారు. కాని కొందరు మాత్రమే సినిమా నటులవుతారు. మరికొందరికి అదృష్టం కలసి రావడంతో పేరు ప్రఖ్యాతులు, డబ్బు కూడా సమకూరుతుందని చెబుతుంది విజయశాంతి. తాను ఏ ప్రయత్నం చేయకుండానే నటి నయ్యానంటుంది విజయశాంతి. గతాన్ని గుర్తు చేసుకొంటూ గ్లామర్ హీరోయిన్‌గా కొనసాగుతున్న రోజుల్లో ప్రతిఘటన చిత్రంలో ఝాన్సీ పాత్ర పోషించే ఛాన్స్ వచ్చింది. ఈ పాత్రకు ముందు మరోనటిని అనుకున్నారు. ఏమయ్యిందో కాని నన్ను ఎంపిక చేశారు. ఈ సినిమాతో నా దశ తిరిగిపోయింది. పెర్ఫార్మెన్స్ హీరోయిన్‌గా మంచి పేరు ఈ సినిమాతో వచ్చింది. దానితో ప్రత్యేక పాత్రలు నన్ను వెతుక్కొంటూ వచ్చి నన్ను నటిగా ఉన్నతస్థాయిలో వుంచాయి.



వందేమాతరం చిత్రంలో విజయశాంతి

చీర విప్పనా కప్పుకోనా??

ప్రేమలేఖ చిత్రంలో నిండుగా చీరకట్టుకొని నటించినా పలువురి హృదయాలు దోచేసింది దేవయాని. తర్వాత పలు చిత్రాల్లో అదే విధంగా కనిపించిన ఆమె 'పొట్టేలి' చిత్రంలో తన రూటు మార్చింది. ఈ చిత్రంలో మాంచి మసాలా పాటలో సెక్స్‌ను విరజిమ్మ అందరి మతులు పోగొట్టింది. దేవయాని ఇలా చేయడాన్ని ఆమె అభిమానులు జీర్ణించుకోలేక ఆమెను తిడుతూ ఫోన్లు చేయడంతోపాటు, కస్సుబుస్సు కారుస్తూ ఉత్తరాలు వ్రాస్తున్నారట. దీనికి దేవయాని స్పందిస్తూ నా అభిమానులు నేను నిండు వస్త్రాల్లో కనిపించాలని కోరుకొంటున్నారు. వంటినిండా చీరె కట్టుకొని నటించేవాళ్లు మాకొద్దని నిర్మాతలు అంటున్నారు. ఇలా నటిస్తే నాకు సినిమాలు లేకుండా పోతున్నాయి. ఎలా జీవన కొనసాగించాలబ్బా అని ఆత్మీయుల దగ్గర వాపోతుందట.

హీరోయిన్‌గా నటించను

సినిమాల్లో ఏదైన సెక్సీ పాటుంటే దానిలో ఖచ్చితంగా కనపడే నటి అల్ఫోన్సా. చక్కని దేహ సౌందర్యమున్న ఈ నటిని అప్పిరాదని ఆరోజే నిర్ణయించుకొన్నాను. మూడు రోజులు కష్టపడితే ఒక పాట అయిపోతుంది. నిష్పన్న పారితోషికం చాలు. హాయిగా జీవనం గడుస్తుంది. హీరోయిన్‌గా రెండు, మూడు చిత్రాల్లో నటించడానికంటే మొల చుట్టూ రిబ్బన్‌లు కట్టుకొని సెక్సీ డ్యాన్స్‌లు వేస్తూ వంద చిత్రాల్లో కనపడడమే బెస్టంటుంది.

దేవయానికి ధర్మ సందేహం

హీరోయిన్‌గా నటించమంటే సారీ చెబుతోంది. దీనికి కారణమేమిటంటే కెరీర్ ప్రారంభరోజుల్లో తమిళ చిత్రం కుయిల్ తోప్పలో హీరోయిన్‌గా నటించాను. చిత్ర నిర్మాణం అంతా పూర్తి అయిన దశలో ఆర్థికపరమైన ఇబ్బందులతో ఆ చిత్రం ఆగిపోయింది. హీరోయిన్‌గా చేస్తే

తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాలి

దర్శకునిగా విక్రమన్‌కు తమిళంలో ఎదురు లేదు. ఆయన అక్కడ తీసిన శుభాకాంక్షలు, రాజా, సూర్యవంశం చిత్రాలు తెలుగులో పునర్నిర్మించగా ఇక్కడా సూపర్ హిట్టయ్యాయి. తాజాగా విక్రమన్ తీసిన 'వానత్తైపోల' చిత్రం కూడా సూపర్‌డూపర్

'చాలా బాగుంది' చిత్రం బాగానే వుంది!

ప్రముఖ దర్శకుడు ఇ.వి.వి. సత్యనారాయణ రాసిన కథతో, స్క్రీన్‌ప్లేతో 'చాలా బాగుంది' అనే సినిమాను స్వంతంగా నిర్మించాడు. 'ఈ.వి.వి. సినిమా' అనే సంస్థను స్వంతంగా స్థాపించి, ఆ సంస్థ పేరుతో ఆయన మొదటగా నిర్మించిన సినిమా ఇది.

కథలో కొత్త దనం వుంది. చిన్ననాటి నుండి ప్రాణ స్నేహితుల మధ్య చూపబడిన పటుత్వమైన స్నేహ బంధం చాలా బాగుంది. అలాగే భార్యాభర్తల అనుబంధం కూడా తన భార్య తన స్నేహితుని చేతిలో అత్యాచారానికి గురైందని ఆలస్యంగా తెలుసుకున్న భర్త గుంభనంగా ప్రవర్తించి, భార్యను ఆదరించి, దాంపత్య బంధంలో పగిలిపోకుండా విధానం ఇంకా చాలా బాగుంది. ఈ స్నేహబంధాన్ని, భార్యాభర్తల అనుబంధాన్ని చిత్రానికి ప్రాణంగా చేసి, ఆ రెండు ముఖ్యమైన అంశాలను, ప్రేక్షకులకు నచ్చేట్లు, అందరి ఆమోదాన్ని పొందేట్లు, దర్శకుడు తీర్చి దిద్ది, చాలా బాగుంది.

కథ చాలా మెలికలతో చాలా మెలకువగా సాగుతుంది. శివాజీ (నవీన్) అనాథ వంశీ (శ్రీకాంత్) శ్రీమంతుడు. పిల్లలుగా చిన్న నాటి నుంచి ప్రాణస్నేహితులుగా ఎదుగుతారు. శివాజీ, వంశీ తండ్రిని (చంద్రమోహన్) ఒక కారు ప్రమాదం నుంచి రక్షిస్తాడు. దాంతో శివాజీని, వంశీ అతని తండ్రి, తల్లి (ప్రభ) వారి ఇంట్లోనే తమ కుటుంబంలో ఒక సభ్యుడుగా వుంచుకుంటారు.

శివాజీకి చిన్నతనంలో కల్లు తాగే అలవాటుంది. పెద్దయిన తర్వాత బ్రాందీ, విస్కీలు త్రాగటం ప్రారంభిస్తాడు. ఆ త్రాగుడు మత్తులో శివాజీ, సీత అనే అమ్మాయి (మాళవిక)పై అత్యాచారం జరుపుతాడు. ఆమె వంశీ ప్రియురాలని అతనికి తెలియదు. తన మిత్రుడు శివాజీ ఎన్నికచేసిన అమ్మాయినే పెళ్లి చేసుకొంటానని వంశీ తన పెళ్లికి ఒక నిబంధన విధిస్తాడు. దాని ప్రకారం పెళ్లి చూపులకు వంశీతోపాటు శివాజీ కూడా పోతాడు. అక్కడ

పెళ్లి చూపులకు కూర్చొని వున్న సీతను చూచి శివాజీ ఆశ్చర్యపోతాడు. తనపై అత్యాచారానికి పూనుకున్న శివాజీ, తాను వివాహం చేసుకోబోయే వంశీ ప్రాణమిత్రుడని తెలుసుకున్న సీత కూడా ఆశ్చర్యపోతుంది. సీతను ఒంటరిగా కలుసుకొని తనను క్షమించమని వేడుకుంటాడు శివాజీ. అతని ప్రార్థన పెడచెవిన పెట్టి అతని మీద కక్ష సాధింపుకు తయారవుతుంది సీత.

వంశీ, సీతల వివాహం జరిగిపోతుంది. సీతపట్ల తాను చేసిన తప్పుకు శిక్షగా శివాజీ త్రాగుడు మానేస్తాడు. శివాజీపై, సీత ఎందుకు లోలోన కక్ష సాధిస్తున్నది వంశీ గమనిస్తూనే చివర వరకు ఏమీ తెలియనట్లు నటించి, చివరకు నాకంతా తెలుసంటాడు. చిట్ట చివరన అందరూ అన్ని తప్పులూ మరచిపోతారు. కొన్ని మలుపుల తర్వాత కథ సుఖాంతమవుతుంది. పవిత్ర స్నేహబంధం, ఆదర్శ దాంపత్యం రుజువవుతుంది. కథ ఆద్యంతమూ ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వ నైపుణ్యంలో చక్కని రూపు సంతరించుకుంది. సినిమాలోని అన్ని దృశ్యాలు, అన్ని సన్నివేశాలు, పటుత్వంగా కుదిరాయి. పాత్రలన్నీ కూడా విలక్షణంగా తీర్చిబడ్డాయి. జనార్దన మహర్షి మాటలు హాస్యధోరణిలో ఆకట్టుకున్నాయి. పాటల సంగీతం కంటే, నేపథ్య సంగీతాన్ని కోటి బలంగా ఏర్పరచాడు. రాంప్రసాద్ ఫోటోగ్రఫీ మెచ్చుకోతగింది.

శ్రీకాంత్, నవీన్ వారి పాత్రలను సమర్థవంతంగా పోషించారు. నూతన నటి మాళవిక తొలి పరిచయంలోనే బరువైన సీతపాత్రలో గుర్తింపు పొందేట్లు నటించింది. మతి చెడ్డ సీత తండ్రి పాత్రలో ఎవిఎస్, శ్రీరాం చాలా ప్రత్యేకంగా కనిపించారు. చంద్రమోహన్, ప్రభ హుందాగా నటించారు. ఈ పర్యాయం హాస్యంలేని సీరియస్ పాత్రలోనూ కోట శ్రీనివాసరావు రాణింపు పొందాడు. అన్ని హంగులతో ఈ.వి.వి. సినిమా "చాలా బాగుంది" అని హాలు నుంచి బయటకు వచ్చేవారంతా అంటున్నారు. *

డోలాయమానంలో సిమ్రాన్ ప్రియుడు

డ్యాన్స్ మాస్టర్ ప్రభుదేవా సోదరుడు రాజు, తమిళనాడులో ప్రస్తుతం తిరుగులేని నటి సిమ్రాన్ మనసు దోచాడు. పెళ్లి చేసుకొన్నాక నటించకూడదని రాజు పెట్టిన కండిషన్‌ను సిమ్రాన్ ఒప్పుకొన్నా, ఆమె చేతిలో ప్రస్తుతం వున్న చిత్రాలు పూర్తవ్వను ఒకటిన్నర యేడాది పైనేపడుతుంది. సిమ్రాన్ సినిమాల్లో నటించడం మానడాన్ని ఆమె తల్లి ఒప్పుకోవడం లేదట. మరి మా మాటేమిటి? మేమెలా

అటు తండ్రికోపం ఇటు అత్త విలాపం

బతకాలని నిలదీస్తుందట. పెళ్లయినా, నెలకు ఇంతని డబ్బివ్వాలని రాజును డిమాండ్ చేస్తుందట. ఈ మాటకు రాజు తండ్రి సుందరం ఉగ్రుడై పోయాడు. పెళ్లి అమ్మాయిని ఇస్తున్నారా? బిజినెస్ చేస్తున్నారా అని కొడుకును పట్టుకొని చడామడా తిట్టారట. ఇటు తండ్రి - అటు అత్త మధ్య రాజు నలిగి పోతున్నాడు పాపం! ప్రేమ పెళ్లంటే మజానా?

సుస్మితా కొత్త నేస్తం

సుస్మితాకు తోడుంటున్న నేస్తాన్ని చూసి పలువురు హడలి పోతున్నారు. గతంలో కుక్కల్ని, పిల్లుల్ని కొన్నాళ్లు పెంచిన సుస్మితాసేన్ వాటిని వదిలించుకొని కొత్త నేస్తంగా ఏడడుగుల కొండ చిలువను తెచ్చి ఇంట్లో పెంచుకుంటోంది. ఈ పాముకు అనకొండ అని ముద్దు పేరు పెట్టి పార్టీకూడా ఇచ్చిందట. ఈ పార్టీకి వచ్చిన వారు సుస్మితాసేన్ చేతుల్లో వున్న పామును చూసి, ఆమెకు కరచాలనం చేయను కూడా భయపడ్డారట. కొండ చిలువను పెంచమన్న సలహా సుస్మితాకు ఎవరిచ్చారో?

ప్రేమలోపడ్డ క్రికెటర్ ద్రావిడ్

భారతజట్టులోని ఆల్‌రౌండ్ క్రికెటర్ రాహుల్‌ద్రావిడ్ ప్రేమలో పడ్డారు. ఒకప్పటి హిందీ హీరోయిన్ పద్మిని కొల్హాపురి సోదరి, తేజస్విని కొల్హాపురి ద్రావిడ్ మనసు దోచింది. ఇద్దరూ కలసి షాపింగ్‌లకు, హోటల్స్‌లో డిన్నర్లకు వెళ్తున్నారు. పలువురు సినితారలు క్రికెట్ వ్యామోహంలో పడినా ప్రేమలు పెళ్లిళ్ల సందర్భాలు చాలా తక్కువ. అజారుద్దీన్ - సంగీతా బిజ్‌లానీ, పటౌడి - షర్మిలా మాత్రం సజావుగా సంసారం సాగిస్తున్నారు. మరి రాహుల్ - తేజస్విల ప్రేమ ఎంత వరకు వెళ్తారోనేది కొన్ని రోజులాగితే తేలిపోతుంది.

రెమ్యూనరేషన్ పెంచేసిన ఐశ్వర్య

తాళ్ సినిమా విజయవంతమయ్యాక ఐశ్వర్యరాయ్ తన రెమ్యూనరేషన్ విపరీతంగా పెంచేసింది. నిర్మాత కలైప్పులిథాను తమిళంలో 'కండే గొండేన్... కండు గొండేన్' పేరుతో చిత్రం తీస్తూ ఐశ్వర్యారాయ్‌ను హీరోయిన్‌గా బుక్ చేశారు. ఈ చిత్రానికి ముందుగా అనుకున్న డేట్స్‌గాక, మరో నాలుగురోజులు అదనంగా నటించిందట. దీనికి గాను ఆ నిర్మాత వద్ద నుంచి ఐశ్వర్యరాయ్ ముందు తీసుకొన్న పారితోషికంగాక మరో 5 లక్షలు తీసుకొందట. ఈ విషయం మద్రాస్ సినీ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది.

కామాగ్ని అందరినీ ఆకట్టుకొంటుంది

నెల్లూరీయుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి

తొరవ ఆవ పేజీలో

మామిడితోట అమ్మబడును

ట్రంకురోడ్డు నుండి ఓజిలికి చీలు రోడ్డుకు దగ్గర, కుడివైపు గొల్లపల్లె రోడ్డులో చిలమానుచేను వద్ద 30 యకరముల మామిడితోట కాపుకు వచ్చినది, మంచినీటి వసతి కలిగినది అమ్మబడును. వివరములకు

ఫోన్స్ : 0861 - 324481 (నెల్లూరు)
0421 - 740283 / 748293 (తిరుపూర్)
యామినీచంద్రను సంప్రదించండి

వారఫలాలు

11.3.2000తేది నుండి 17.3.2000తేది వరకు: మేషంలో గురు, కుజుడు, శనులు; కర్కాటకంలో రాహువు; మకరంలో కేతువు; కుంభంలో బుధ, శుక్రులు మరియు 14తేది వరకు సూర్యుడు; మీనంలో 14తేది నుండి సూర్యుడు మరియు 14తేది వరకు కుజుడు; 15తేది నుండి మేషంలో కుజుడు; వృషభ, మిథున, కర్కాటకాలలో చంద్రుడు.



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

బంధువుల వనుల వల్ల కుటుంబ సభ్యులతో విభేదాలు ఏర్పడతాయి. ఖర్చులు బాగా పెరుగుతాయి. ఆదాయం కూడా ఖర్చుల స్థాయిలో ఉంటుంది. ఉద్యోగ, విధి నిర్వహణలో భారం పెరుగుతుంది. తండ్రివర్గ బంధువుల కనారోగ్యం ఉంటుంది. కండరాల బాధ, చిన్న చిన్న గాయాలు తగులుతాయి. శుభకార్య ప్రయత్నాలు వెనుకబడుతాయి.



వృషభం
(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

శారీరక, మానసిక శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో భయముంటినా, చక్కగా జరిగిపోతాయి. అధికారుల అనుకూలత బాగుంటుంది. విద్యార్థులు బాగా కష్టపడితే ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. దూర ప్రయాణాలు, విరళాల మిత్రుల పరిచయాలుంటాయి.



మిధునం
(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికంగా మంచి అభివృద్ధి ఉంటుంది. అదనపు ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. శుభకార్యాలలో పాల్గొనడం, దూర ప్రయాణాలు చేయడం, కొత్త వస్తువులు కొనడం, కొత్త పరిచయా లుంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది. వారం మధ్యలో ఆరోగ్య లోపం ఉంటుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్రేషలు)

ఆశించిన పనులు కొంత సంతృప్తికరంగా జరుగుతాయి. మనస్సున ఆందోళన ఎక్కువగా ఉంటుంది. వారాంతంలో కొద్దిపాటి అనారోగ్యం పొడసూపుతుంది. ఆశించినంత ఆదాయం ఉండదు. కుటుంబ వ్యవహారాలలో విభేదాలు కలుగుతాయి. మీపై అపనిందలు ఏర్పడతాయి.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వాహనరిపేర్లు, శరీర అనారోగ్య బాధలుంటాయి. ఆశించినంత ఆదాయం రాదు. సంపాదన పెంచుకొనే అవకాశాలు చేజారగలవు. వ్యవసాయ రంగంలో నష్టాలుంటాయి. సన్నిహితులైన వారి వల్ల సమస్యలు వస్తాయి. అధికార వర్గాన్ని గమనించుకొని విధి నిర్వహణ జరిపండి. విద్యాప్రగతి బాగుంటుంది. బంధువుల రాకడ ఎక్కువగా ఉంటుంది. మీ పనులకు ఆటంకాలు ఎక్కువగా ఉంటాయి. అన్న సమస్యలు, శ్రీలు వాయిదాపడటం వంటివి ఆశ్చర్యకరమైన వార్తలు వింటారు.



కన్య
(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

నరాల బలహీనత, కండరాల నొప్పుల వంటి రుగ్మతలుంటాయి. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆశించిన ఆదాయం రాదు. రావలసిన బాకీలు లభించక శ్రమపడతారు. చిన్న చిన్న గాయాలు, వాహన రిపేర్లు, డబ్బు, వస్తువులు పోగొట్టుకోవడం జరుగుతుంది.



తుల
(చిత్త3,4పాదాలు, స్వాతి, విశాఖ1, 2, 3 పాదాలు)

అన్ని రంగాలలోను ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. రాజకీయంగా ఎదురు దెబ్బలు తగలవచ్చును. దూర ప్రయాణాలు, శుభకార్య ఖర్చులు పెరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు. విధి నిర్వహణ బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపార పెట్టుబడులకు అవకాశాలు వస్తాయి. కుటుంబ సభ్యులతో తగాదాలు. ఉదరకోశ రుగ్మతలుంటాయి.

పంచాంగం

ముహూర్తాలు

తేది 12 ఆదివారం పగలు గం10.18లకు వృషభ లగ్నాన వ్యాపార, అన్నప్రాసన, అక్షరాభ్యాసాలకు. తేది 15 బుధవారం రాత్రి గం10.38లకు వృశ్చిక లగ్నాన గృహప్రవేశ, వివాహాలకు. తేది 16 గురువారం ఉదయం గం10.00లకు వృషభ లగ్నాన గృహారంభ, ఉపనయన, వ్యాపారాలకు సుముహూర్తాలున్నవి.

మార్చి తిథులు
ఫాల్గుణ శుద్ధ

తేది 11 శని షష్ఠి రా 4.00 గం.వ
తేది 12 ఆది సప్తమి రా 1.45 గం.వ
తేది 13 సోమ అష్టమి రా 11.25 గం.వ
తేది 14 మంగళ నవమి రా 9.00 గం.వ
తేది 15 బుధ దశమి రా 6.35 గం.వ
తేది 16 గురు ఏకాదశి సా 4.20 గం.వ
తేది 17 శుక్ర ద్వాదశి మ 2.15 గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



వృశ్చికం
(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ రాశి వారికి ఆర్థికస్థితి బాగుంటుంది. కాని ఖర్చులు కూడా ఎక్కువగానే ఉంటాయి. స్థిరాస్తుల మీద ఆదాయం, రావలసిన బాకీలు కొంత వరకు లభిస్తాయి. వారాంతంలో ఆరోగ్యం సరిగా ఉండదు. ముఖ్యమైన పనులు అనుకూలంగానే జరుగుతాయి. అదనపు బాధ్యతలను చక్కగా నిర్వహిస్తారు. అధికారుల సహకారం బాగుంటుంది. విద్యార్థులు బాగా కష్టపడవలెను.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆదాయం బాగుంటుంది. ముఖ్యమైన సొంత పనులు అనుకూలంగా నెరవేరగలవు. రాజకీయ రంగంలో శ్రమ ఫలిస్తుంది. పెద్దవాళ్ల పరిచయాలు ఏర్పడగలవు. శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. స్థిరాస్తులపై ఆదాయం, రావలసిన బాకీలు రావడం జరుగుతుంది. బంధువుల రాకపోకలుంటాయి. వారాంతంలో వస్తు నష్టం జరుగుతుంది.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2 పాదాలు)

అనుకున్న పనులు జరుగుతున్నా అప్పుడప్పుడు టెన్షన్ పడతారు. రాజకీయ విజయావకాశాలుంటాయి. సన్నిహితులు దెబ్బతీయకుండా జాగ్రత్తపడాలి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. సోదరులు, తండ్రివల్ల సహాయం పొందుతారు. విద్యా రంగంలో మంచి ప్రగతి ఉంటుంది. కుటుంబ సభ్యులతో చిన్న చిన్న తగాదాలుంటాయి. నూతన ఉద్యోగ అవకాశాలుంటాయి. తల్లి వర్గం వారికి అనారోగ్యం ఉంటుంది. వ్యాపారవృద్ధికి అవకాశాలు లభిస్తాయి.



కుంభం
(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆరోగ్యం సరిగా ఉండదు. శ్రమ విసుగు ఎక్కువగా ఉంటుంది. శుభకార్యాలలో, దైవ కార్యాలలో పాల్గొంటారు. అన్నింటా విజయావకాశాలు బాగుంటాయి. వారాంతంలో స్వల్ప అపనిందలు, అవమానాలు తప్పవు. విద్యా రంగంలో మంచి ప్రగతి కనిపిస్తుంది. ముఖ్యమైన సొంత పనులు జరుగుతాయి కాని బాగా ఖర్చు పెట్టవలసి వస్తుంది.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ముఖ్య బంధువుల వల్ల సమస్యలు వస్తు ఒక ఆటంకాలు ఎదురుకాగలవు. వ్యవహారాలు, శీలలకు వాయిదా వేయండి. అనుకోని ఖర్చుల వల్ల ఆర్థికంగా కష్టకాలం కాగలదు. వ్యాపార అవకాశాలు చేజారిపోతాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల చిక్కులలో పడతారు. రాజకీయ సమస్యలు, రావలసిన బాకీలు నిలబడి పోవడం జరుగుతుంది. వారాంతంలో ప్రయాణాలుంటాయి. ఉద్యోగులకు అదనపు బాధ్యతల వత్తిడి పెరుగుతుంది.

జనవాణి

3వ పేజీ తరువాయి

ప్రభుత్వంపై కోట్లాది రూపాయల అదనపు భారం పడుతుంది. అవసరం లేకపోయినా కొందరు మాజీ ప్రధానులు, పార్టీల ముఖ్య నాయకులకు ఈ భద్రత కల్పిస్తున్నారు. క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా వున్న నేతలకు ఈ భద్రత కల్పించడం హాస్యాస్పదంగా తోస్తుంది. ఎస్‌పిజి భద్రత విషయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షిస్తే బాగుంటుంది.

నెల్లూరు బి.వి.నారాయణ

బారకాసు లైబ్రరీలో లైబ్రేరియన్ లేడు

నెల్లూరు టౌన్ బారకాసు ప్రాంతంలోని మహబూబ్‌ఖాన్ పార్కులో వున్న లైబ్రరీలో గత 8 నెలలుగా లైబ్రేరియన్ లేడు. లైబ్రరీని అటెండరు తెరచి వుంచుతున్నా పత్రికలు మాత్రమే ప్రజలకు అందుబాటులో వుంటున్నాయి. పుస్తకాలను లైబ్రేరియన్ లేనిదే ఇవ్వడం లేదు. ఈ లైబ్రరీలో 10వేలకు పైగా ఎన్నో విలువైన పుస్తకాలున్నాయి. ఊరా సాహిత్యానికి సంబంధించిన ఎన్నో చదవతగ్గ పుస్తకాలిక్కడ వున్నాయి. నిక్కడ లైబ్రేరియన్‌ను నియమించే విషయమై ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వుంది.

నెల్లూరు జి.ఆనందరావు

ప్రణాళికేతర వ్యయం తగ్గించాలి

ప్రణాళికేతర వ్యయం తగ్గించాలని చెప్పని ప్రభుత్వం లేదు. కాని ప్రణాళికేతర వ్యయం ఏటి కేడాది పెరిగిపోతున్నది. ఈ వ్యయం తగ్గే సూచనలు కనపడడం లేదు. దీనికి చక్కని ఉదాహరణ జంబో క్యాబినెట్. కేంద్ర ప్రభుత్వంలో 80 మంది మంత్రులున్నారు. వీరందరికి కార్లు, సెక్యూరిటీ, విలాసవంతమైన భవనాలు, సెక్రటేరియట్‌లు, పి.ఎ.లు, మందీ మార్బలం హంగామా. ఏమిటిదంతా? వీరందరి మీద ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుంది. ఈ మధ్య కొందరు సహాయ మంత్రులు తమకు చేయడానికి పనంటూ లేదన్నారు. పని లేనివారికి హోదాలు కల్పించి, ప్రణాళికేతర వ్యయం పెంచడమెందుకో?

నెల్లూరు కె. రూప, ఎం.ఏ.

రైతులకు అన్యాయం?

ఈయేడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా 1,11,275కోట్ల రూపాయల లోటుతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ లోటును ఏ విధంగా భర్తీ చేస్తారో చెప్పలేదు. మనదేశంలో 63శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. కాని రైతులకు మేలు చేకూరే చర్యలు బడ్జెట్‌లో లేవు. అనాయాస సంపదకు అలవాటుపడిన సంపన్న వర్గాలకు ప్రయోజనాలు చేకూరే విధంగా సెల్‌ఫోన్లు, కంప్యూటర్ పరికరాలపై పన్నులు తగ్గించారు. యూరియా ధరలు పెంచి రైతు గుండెలోని పరిస్థితి తలెత్తింది. సబ్సిడీలు ఎత్తివేయాలన్న నిర్ణయాన్ని పదే పదే ముందుకు తెచ్చి మరో పక్క సంపన్న వర్గాలకు అడగకుండానే రాయితీలు కుమ్మరించడం దారుణం. బడ్జెట్‌లోటుకు పేద, బడుగు వర్గాలకు కల్పిస్తున్న రాయితీలే కారణమని గగ్గోలు పెట్టడం ఈ దేశంలో కనిపించే వింతని చెప్పొచ్చు.

కొడవలూరు కె. రమణయ్య

జమీన్‌రైతు ప్రత్యేకత

సంవత్సరకాలంగా జమీన్‌రైతులో వస్తున్న వార్తలు అబ్బుర పరుస్తున్నాయి. ప్రేమానందస్వామి లీలలు, ఆసెంబ్లీ ఎన్నికల వాస్తవ చిత్రణ జమీన్‌రైతు పత్రిక ప్రత్యేకతను నిల్పాయి. జిల్లా అధికార్ల కుంభకోణాలపై జమీన్‌రైతు వలె మరే పత్రికలోనూ ధైర్యంగా వార్తలు వ్రాయలేదు. ప్రజలకు అందుబాటులో వుండాల్సిన అధికారులు, ప్రజల సొమ్మును బొక్కడం అనైతికం. సర్వీసులో చేరిన కొన్ని రోజులకే అధికారులు లక్షాధికారులై పోతున్నారు. ఇటువంటి అధికారుల అవినీతిపై జమీన్‌రైతు విల్లు ఎక్కుపెట్టాలి. పత్రికలో సినిమా సమీక్షల సంఖ్య పెంచితే, రేట్లు పెరిగిన ఈ రోజుల్లో ఏ సినిమాకు పోవాలో ప్రజలు ముందుగా నిర్ణయించుకోగలుగుతారు.

నార్త్‌రాజుపాలెం ఎస్వీసుబ్బారావు

గాంధీనగర్ రోడ్డు విషయం పట్టదా?

జాతీయ రహదారి నుంచి మహాత్మా గాంధీ నగర్ మీదుగా పొదలకూరు రోడ్డులో కలిసే లింకురోడ్డుపై గత కొన్ని కొన్ని సంవత్సరాలు భారీ వాహనాలు వెళ్లేవి. ఈ రోడ్డు బాగా దెబ్బతినడంతో ప్రస్తుతం వాహనాలన్నీ బైపాసు రోడ్డు మీదుగా పోతున్నాయి. పాడైపోయిన మహాత్మాగాంధీ నగర్ రోడ్డును గూర్చి పట్టించుకొనే వారు లేరు. గతంలో తారురోడ్డుగా వుండిన ఈ రోడ్డుపై ఎర్రమట్టి వరచి అధికారులు ఊరకొండిపోయారు. ఈ రోడ్డును 6 నెలల్లోగా తిరిగి వేయమని విని యోగదారుల కోర్టు ఆదేశించింది. కానీ ఈ ఉత్తర్వును ఖాతరు చేసేవాళ్లు లేరు. ఈ రోడ్డుపై పాదచారులు, ద్విచక్రవాహనదారులు పడరానిపాట్లు పడుతున్నారు.

నెల్లూరు ఎం.రాధాకృష్ణయ్య

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తరువాయి

తమ్ముడిచేత, రాజాగారు తే7.1.44దిన 22 సం.లకు కవులుకు తీసుకొన్నారు. సంవత్సరానికి 35వేలు రూపాయలు చెల్లించులాగున. ఆ గనుల వల్ల సంవత్సరానికి 3 1/2లక్షలకు తగ్గకుండా వరుమానం వస్తుంది. ఈ యిజారా ఏర్పాటు రహస్యంగా జరిగింది. ఇది బహిరంగంగా వేలం వేసి వుంటే సంవత్సరానికి ఏ 2లక్షలు రూపాయలకో కవులుకు తీసుకొనేవారు. ఆదినాళ్లలో జడ్జిగా వున్న మేక్ దొరగారు దీని మీద దయతో అంగీకరించినట్లున్నది. ఎవరైనా మహానుభావులు కోర్టులో దావా వేసిన యెడల ఇది రద్దు అయ్యి పూర్‌హోమ్‌కు లాభం కల్గుతుంది. తద్రూపేణా సంవత్సరానికి ఏ 2, 3వందల మంది విద్యార్థులకో వుచితంగా భోజనం పెట్టి చదివించవచ్చును. వెంకటగిరి పౌరులారా! యింత మాత్రం పుణ్యంగట్టుకొని ఎవరైనా ఒకరు ముందుకు రాలేరా!

- విమర్శకుడు

ఆత్మకూరు సబ్ యిన్‌స్పెక్టరు దౌష్ట్యం

ఆత్మకూరులో సబ్ యిన్‌స్పెక్టరు దౌష్ట్యం చూచిన తరువాత పోలీస్ తమ అధికారాన్ని ఎంత దుర్వినియోగ పరచి ప్రవర్తిస్తున్నది స్పష్టమవుతుంది.

6వ తేది సోమవారం రాత్రి ఆత్మకూరులో చేలా వెంకట్రావు పార్టీ వారి 'శ్రీరామాంజనేయ యుద్ధం' నాటకము. కంట్రాక్టరు సోమశిల బస్ డ్రైవర్ హనీఫ్. దాదాపు 3,4వేల రూపాయల విలువజేసె టిక్కెట్లు తాలూకా అంతా అమ్మారట. నాటకానికి ఆ రోజు సాయంకాలానికే తాలూకాలోని మారుమూల పల్లె నుండి గూడా వచ్చారట. సాయంత్రం 6 1/2 నుంచి ప్రేక్షకులు హాలులో ప్రవేశించడం మొదలు పెట్టారు. రాత్రి 9 గం.లకు ముందే హాలు 3వేల మందితో క్రిక్కిరిసి పోయింది. మొదట నుండి గేట్లలో ఎవ్వరూ లేరు. తరువాత కంట్రాక్టరు వచ్చి, హాలులో వుండే వారిని చెక్కు మంది టిక్కెట్లు లేనివారని, అందరూ బయటకు పోతే తిరుగా చెక్‌చేసి లోపలికి పంపుతామని చెప్పాడట. అంతను తప్పుడు కూతలు కూడా కూశాడని విన్న ఒక వ్యక్తి నాతో చెప్పాడు. కొందరు బయటకు పొయ్యారు. ముందు కూర్చునివున్న కొందరు టిక్కెట్లు లేనివారు గదా బయటకు పోవలసింది, మాకున్నవి మేము పోవలసిన అవసరమేముంది అని అన్నారట. ఇంతలో ఆ కంట్రాక్టరు పోలీసుకు కబురు పంపగా, రిజర్వు పోలీసుతో సబ్ యిన్‌స్పెక్టర్ హాలులోకి మిడిమేళంగా ప్రవేశించి, పది నిమిషాల లోపుగా అందరూ బయటకు పోవాలని, లేకపోతే లాఠీ ఛార్జీ చేయిస్తానని గర్జించి, జనాలను దావచితక కొట్టారు.*

పుర రాణి

మొదటి పేజీ తరువాయి

అధికంగా కల్గడమే ఇందుకు కారణమై వుండవచ్చు. నిజానికి మొదట మొదట పరిస్థితి అదే. ఆరు నెలల క్రితం జరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ అష్టకష్టాలు పడి గెల్చింది. అది కూడా - ప్రత్యర్థి తెలుగుదేశం కాకుండా, బిజెపి కావడం, స్వతంత్రుడిగా వైటి. నాయుడు దాదాపు ఇరవై వేల ఓట్లు చీల్చడంతో సాధ్యమైంది. ఇప్పుడు ప్రత్యక్ష పోటీ. ప్రత్యర్థి గుర్తు సైకిల్! అందువల్ల తెలుగుదేశం ఓట్లలో చీలిక జరగకూడదు. ఆ ఎన్నికలో దాదాపు పాతికవేల మంది ముస్లింలు ఏకమొత్తంగా బిజెపికి వ్యతిరేకం చేశారు. ఇప్పుడు వారిలో అంత వ్యతిరేకత లేదు. సగమైనా సైకిల్‌కి పడాలి. ఇన్ని అనుకూలతలున్న తెలుగుదేశం అభ్యర్థిని గెలుస్తుందనే ఆత్మ విశ్వాసం రమేష్‌రెడ్డికి కల్గడంలో వింతలేదు. విచిత్రమూ కాదు. కాని ఆ నమ్మకంతో - గాలిలో దీపం పెట్టి దేముడా రక్షించు అన్నట్లు ప్రవర్తించడంతో పరిస్థితి తలక్రిందు లై పోయింది.

ఎన్నికలు రెండంటే రెండు రోజుల దూరంలోకి వచ్చేసినా - రమేష్‌రెడ్డి తెలుగు దేశంలోని ఇతిమా నాయకులెవరినీ పలకరించక పోవడం, మీరు చేసినా చెయకున్నా నాకు జరిగే నష్టం లేదన్నట్లు ప్రవర్తించడంతో వారు బోర్లు త్రిప్పేశారు. ఛైర్మన్ ఓటు అడగడం మానేశారు. కౌన్సిలర్ అభ్యర్థులను సమన్వయం చేసి, ప్రోత్సహించక పోవడంతో శక్తిలేని వారంతా నిరుత్సాహంతో నీరసపడి పోయి వున్నారు. ఒక్క ఆదాల ప్రభాకరరెడ్డి, వైటి. నాయుడు తప్ప మరెవ్వరూ ప్రచారంలో పాలు పంచుకోవడం లేదు.

ఇవన్నీ ఒక ఎత్తు - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభ ఒక్కటే ఒక ఎత్తు. డబ్బులిచ్చి చెప్పుతో కొట్టించుకోవడమంటారే - అదే జరిగింది. ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి ప్రచారం చేస్తే తెలుగుదేశం ఓట్లన్నీ వ్యవస్థీకృతమౌతాయని ఆశపడి చంద్రబాబును పిలిపించుకున్నారు. డబ్బు ఖర్చుపెట్టి జనాన్ని తోలారు. కాని వచ్చినాయన - రమేష్‌రెడ్డి పరువు తీసేసి వెళ్లాడు. రమేష్‌రెడ్డిని వదలకుంటే సువ్వు వాగుపడవు అని అనూరాధను హెచ్చరించాడు. రమేష్‌రెడ్డి తన భర్త కాబట్టి, ఆమె వదలడం జరగదు. కాని - స్థానిక తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు మాత్రం రమేష్‌రెడ్డిని వదలి పెట్టేశారు. తెలుగుదేశం అభ్యర్థినికి చంద్రబాబు సభతో వున్న వూపిరి పోయింది.

ఇంకొక ప్రక్క కాంగ్రెస్‌కు అన్నీ కలిసి వస్తున్నాయి. తెలుగుదేశం అసమ్మతీయులు అయాచితంగా సహాయ పడుతుంటే - కాంగ్రెస్ వాదులు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి కౌన్సిలర్లు పోయినా ఫర్వాలేదు, ఛైర్మన్ గెలిస్తే చాలు అన్న ధోరణిలో ఎక్కడికక్కడ రాజకీయ టక్కు టమార విద్యలు ప్రదర్శిస్తున్నారు. డబ్బుకూ వెనుకాడడం లేదు. నిన్నమొన్నటి వరకు గుంభనంగా వుండిన సిపిఎం నేతలు ఇప్పుడు ఛైర్మన్ ఓటు కాంగ్రెస్‌కు వేయమని తమ కార్యకర్తలకు సూచించారట. 1983 నుంచి మొన్నటి వరకు సిపిఎం ఓట్లు సైకిల్‌కు తప్ప, మరొకరికి పడలేదు. తెలుగుదేశం బలానికి అదే కారణం. ఇప్పుడు అంత పెద్ద బ్లాక్ సైకిల్ నుంచి హస్తానికి వస్తున్నది. గత వారం రోజుల నుంచి లోక్‌సభలో ఆర్‌ఎస్‌ఎస్ వివాదంపై జరుగుతున్న రగడ ముస్లిం ఓటర్లను తెలుగుదేశం పార్టీకి దూరం చేస్తున్నది.

వార్డులలో కాంగ్రెస్‌కు బలమైన అభ్యర్థులు వుండడం, వివేకానందరెడ్డి ముల్లుకర్ర చేతపట్టుకొని, వారిని పొడుస్తుండడంతో ఎన్నికల యంత్రాంగం పటిష్టంగా తయారైంది. అభ్యర్థిని మంచిది అనే ప్రబల ప్రచారానికి ఈ పరిస్థితులన్నీ సానుకూలంగా తోసుకొని రావడంతో డాక్టర్ యశోధర పట్టాభిషేకానికి సర్వ సన్నాహాలు పూర్తయిపోయాయి.

పోలింగ్‌కి ముందుగా ఇంత ఖచ్చితంగా యశోధర గెలుపును ప్రకటించడం - కాంగ్రెస్ అభిమానంతో చేస్తున్న అంచనా కాదు; వాస్తవ పరిస్థితిని వెల్లడించడం మాత్రమే! ఇది మా అభిప్రాయం; ఆ తర్వాత ఓటర్ల ఇష్టం.*

జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

లబోదిబో మంటున్నారు. మండలంలో దాదాపు 3వేల ఎకరాలలో చేతి కొచ్చిన పంట పూర్తిగా నేలపాలు కాగా ఇంకా రెండువేల ఎకరాలలో పాక్షికంగా పంటలు ధ్వంసం మయ్యాయి. నిన్న మొన్నటి వరకు కరవుతో మలమల మాడిన రైతు, తీరా కొద్దో గొప్పో పంట చేతికందే సమయంలో ఇటీవల కురిసిన అకాల వర్షంతో, మూలిగే నక్కపైన పిడుగు పడ్డట్టయింది. మండలంలో బుచ్చిరెడ్డిపాళెం, రేబాల, మినగల్లు, జొన్నవాడ, పాల్మాను పురం, నాగమాంబపురం, రెడ్డిపాళెంతదితర ప్రాంతాలలో దాదాపు రెండు వేల ఎకరాల దాకా కోతలు కోశారు. కోతలు జరిగిన 24గంటలలో అకాల వర్షం పడటంతో రైతులు కోలుకోని విధంగా దెబ్బతిన్నారు. మూడువేల ఎకరాల దాకా పండిన పంటలు వర్షం దెబ్బకి వాలిపోవడంతో మొలకలు ఎత్తేసాయని పలువురు రైతులు దీనవదనాలతో చెబుతున్నారు. నిన్న మొన్నటి దాకా కరవు పరిస్థితిని అధిగమించేందుకు రైతులు ధర్నాలు, రాస్తారోకోలు జరిపి నీటిని సాధించుకోగా, ప్రకృతి వారం రోజుల పాటు విలయతాండవం చేయడంతో రైతుల ఆశల మీద నీళ్లు చల్లినట్లయ్యింది. వ్యవసాయం మీద తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలో రైతులకు అర్థం కావడం లేదు.

కనిపిస్తే వినిపించదు వినిపిస్తే కనిపించదు

చిన్నారి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగించేందుకు అధికారులు ఏర్పాటు చేసిన 'సినిమా ప్రదర్శన' కనిపిస్తే వినిపించదు. వినిపిస్తే కనిపించదన్నట్లుగా ఉదయగిరిలో తయారయ్యింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయగిరి సికిందర్ ప్యాలెస్‌లో 'సాహస యాత్ర' అనే చిన్న పిల్లల సినిమా ప్రదర్శన ఇటీవల ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదివే చిన్నారి విద్యార్థులకు సినిమా పరిజ్ఞానం కల్గించాలన్న ప్రయత్నం విజయవంతం కాకపోగా విద్యార్థుల, ఉపాధ్యాయుల శాపనార్థాలకు గురైంది.

జిల్లా అధికార్లు తొలుత ఇచ్చిన ఆదేశాల మేరకు, చిన్న పిల్లలు బాగా మెచ్చుకొనే విధంగా ఉండి, బాగా హిట్ అయిన చిన్న పిల్లల సినిమాలు 'గంగా భవాని', 'యామిని' అనే రెండు సినిమాలు ఒక్కోగంట పాటు రెండు గంటలు ప్రదర్శించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు స్థానిక రెవిన్యూ అధికారి సుబ్బారెడ్డి ఉన్నతాధికార్లు ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక విద్యాశాఖాధికార్లను, ఉపాధ్యాయులను వారి ప్రతినిధులను రప్పించి ఏర్పాట్లు గురించి విద్యార్థులు పాల్గొనాల్సిన ఆవశ్యకత గురించి దానికి ఉపాధ్యాయులు తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు.

ఈ మేరకు ఆసక్తిగల విద్యార్థుల నుంచి మూడు రూపాయలు చొప్పున ఏనిమిది వందల మంది విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేశారు. ఉదయగిరి సినిమా హాలులో 320సీట్లుమాత్రమే ఉండగా, ఒక్కో ప్రదర్శనకు అవగాహన లేని జిల్లా అధికార్లు 400 వందలు టిక్కెట్లు పంపిణీ చేసి వాటికి డబ్బు జమ చేయాలని కోరగా, ఉపాధ్యాయులు ఆ పని చేశారు. విద్యార్థులు మొత్తం వ్యయ ప్రయాసల కోర్చి ఉదయగిరి లోని సినిమా హాలుకు చేరుకోగా, అక్కడ సీట్లులేని వారు క్రింద కూర్చొని చూడాల్సి వచ్చింది. దానికి తోడు ప్రకటించిన సినిమాలు కాకుండా, పేరు ఊరు, ప్రాధాన్యతలేని సాహసయాత్ర సినిమా ప్రదర్శించడంతో నిర్వాహకులపై ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈ సినిమా అయినా సవ్యంగా ఉందంటే కనిపిస్తే వినిపించదు, వినిపిస్తే కనిపించదు అన్నట్లుగా తయారై చివరకు రసాభాసగా మారి విద్యార్థులు ఉసూరుమంటూ ఊర్లకు వెళ్లారు. అధికార్లు స్కూలు పిల్లలను చీటింగ్ చేయడం న్యాయమా?

వరికుంటపాడులో అధికార్లు నిద్రపోతున్నారు

వరికుంటపాడు మండలంలో పని చేసే ప్రతి శాఖ ఉద్యోగి నిద్రావస్థలో ఉన్నట్లు అవగతమవు తుందని, ఆ నిద్రమత్తు వదలి రైతుల, ప్రజల కష్ట సుఖాలపైన, సమస్యల సాధనపైన, అభివృద్ధి పనులపైన దృష్టి సారించక పోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఒంగోలు ఎమ్పీ కరణం బలరాం హెచ్చరించారు. ఇటీవల మండల పరిషత్ నూతన భవనం ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. ఇక్కడ విద్యుత్ సరఫరా సమస్య చాలా తీవ్రంగా వుందని రైతులు ఆవేదన బట్టి అర్థమౌతుంది. నిర్దేశించిన కోత వేళలు కాకుండా సిబ్బంది ఇష్టారాజ్యంగా సరఫరా చేస్తున్నట్లు, సరఫరా విషయంలో వివక్షత చూపుతున్నట్లు దృష్టికి వచ్చింది. ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం అయితే రైతులు చేతనే తగిన బుద్ధి చెప్పించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారాయన. మండలంలో కరవు కాటకాలు ఏర్పడి సాగు చేసిన పంటలు నిలువునా ఎండిపోతూ, వేలాది ఎకరాల్లో పండ్ల తోటలు వాడు మొహం పడితే రెవిన్యూ అధికార్లు సక్రమంగా నమోదు చేయని కారణంగా, నిర్లక్ష్యం ఫలితంగా కేవలం 22 ఇన్‌వెల్ బోర్లు మాత్రమే మంజూరయ్యాయని వీరి తప్పిదానికి రైతులు నష్టపోవాల్సి రావడమే కాక ప్రభుత్వ సహాయం పొందే అవకాశం లేకుండా పోతుందన్నారు. సభలో ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి కూడా మాట్లాడారు.




నెల్లూరు 7వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ అభ్యర్థిని డాక్టర్ యశోధర, కౌన్సిలర్ అభ్యర్థిని చిన్న పద్మ, ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి వున్నారు.

వెంకన్నపాళెం తీరం వద్దకు తిమింగలం

తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెం పట్టపుపాళెం తీరం ఒడ్డుకు 36 అడుగుల పొడవు, 5 అడుగుల ఎత్తు, ఆరు అడుగుల మందం కల్గిన తిమింగలం చచ్చికొట్టుకొచ్చింది. దీని బరువు 15వేల కిలోలుంటుంది. తిమింగలం కడుపులో అంబర్ అనే విలువైన పదార్థం వుంటుందన్న ఆశతో మత్స్యకారులు గొడ్డళ్లతో దీని శరీరాన్ని నరికి ముక్కలు ముక్కలు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఎనిమిదేళ్ల క్రితం అల్లూరు మండలం కుర్రుపట్టపు పాళెం వద్దకు కొట్టుకొచ్చి స్పెల్‌డార్ఫ్ వర్న్ తెగకుచెందిన ప్రత్యేక తిమింగలం ఆ గ్రామస్తులను లక్షాధికారులను చేసిన విషయం పాఠకులకు విదితమే.

గ్రామీణాభివృద్ధికి పినాకిని బ్యాంక్ సిద్ధం

గ్రామాలను, గ్రామాలలో జీవిస్తున్న జనాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు పినాకిని గ్రామీణ బ్యాంక్ కంకణం కట్టుకొన్నదని ఆ బ్యాంక్ ఛైర్మన్ శ్రీహరి ప్రసాద్ అన్నారు. 18 సంవత్సరాల క్రితం ఉదయగిరి మెట్ట ప్రాంతాలలోని గండి పాళెంలో శాఖను ప్రారంభించి 3కోట్ల పైబడి వ్యాపార లావాదేవీలు నడిపిన తర్వాత ఖాతాదారుల సౌకర్యార్థం నూతన భవనంలోకి మారిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు లాభాపేక్ష లేకుండా మరింత మెరుగైన సేవలు అందించేందుకు విరివిగా పొగాకు, చెరుకు, పట్టు పరిశ్రమ, ట్రాక్టర్లు, జీప్‌లకు స్వల్ప దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్నామని త్వరలో గ్రామ ప్రాంతాలలోని శాఖలలో కంప్యూటరీకరణ, లాకర్ల సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ ప్రాంతాలకన్నా గ్రామ ప్రాంతాలలోనే డిపాజిట్లు అధికంగా వస్తున్నాయన చెప్పారు. ప్రస్తుతం గండిపాళెం శాఖలో కోటి యాభై లక్షలు డిపాజిట్లు సేకరించగా, కోటి డెబ్బై లక్షల మేర వివిధ రకాల రుణాలు ఇచ్చామన్నారు. పొదుపులక్ష్మి గ్రూపులకు దేశంలోని మరే యితర జాతీయ బ్యాంకులు ఇవ్వని రీతిలో రెండున్నర లక్షల మేర వ్యక్తిగత పూచికత్తుపై రుణాలు ఇచ్చి అందరి ప్రశంసలు పొందామన్నారు. ఈ గ్రూపులు సమర్థవంతంగా నడిస్తే ఇంకా రుణాలు పెంచుతామన్నారు. బ్యాంక్‌లో లావాదేవీలన్నీ నమ్మకం మీద ఆధారపడే రోజులు వచ్చి పోటీలు పెరిగినందున, ఖాతాదారులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే తిరిగి ఎటువంటి హామీలు లేకుండా రుణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్, ఏరియా మేనేజర్లు ప్రతాప్‌రెడ్డి, గోపీనాథ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.*



Space Donated by 26th Ward Congress Workers



విద్యాధికురాలిని ఎన్నుకుందాం!
మన విజ్ఞతను నిరూపిద్దాం!



విద్యా, వినయ సంపన్నురాలు
వైద్య వృత్తిలో సాటిలేని మేటి
ప్రజాసేవలో తనకుతానే సాటి
నెల్లూరు పట్టణ సమగ్రాభివృద్ధికి
అహర్నిశలు శ్రమించగల ధీర వనిత
రాజకీయ కల్మషం లేశమైనా లేని మహిళ
పేదల బాధలు తెలిసిన కరుణామూర్తి
స్వయం నిర్ణయాలతో, స్వశక్తితో
మన సమస్యలను పరిష్కరించగల మేధావి

డాక్టర్ పల్లంరెడ్డి యశోధర ను

మీ పవిత్రమైన ఓటుతో ఆశీర్వదించి
సింహపురిని నందనవనం చేసే
సత్సంకల్పంలో భాగస్వాములు కండి
రాజకీయ, రాగద్వేషాలకు అతీతంగా
యశోధరను గెలిపించండి.

హస్తం గుర్తుకు ఓటెయ్యండి!
ప్రతిభావంతులకు, పనిచేసేవాళ్ళకు
చేయూత నివ్వండి!!

... జిల్లా కాంగ్రెస్ కమిటీ

ఎన్నికల తేది
9.3.2000

ఇదే మన ఎన్నికల గుర్తు



Space Donated by Dist congress Committee

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press. Ph: 091-861-327354. Offset Printing at Zamin Ryot Press, Nellore